మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 50 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## కరసేవకులను దహనం చేసిన వారికి లాలూ అండ

**సోనియా హయాంలో లాలూ తీరు దారుణం - బీహార్ ప్రచారంలో విమర్శలు పెంచిన ప్రధాని మోడీ**

పాట్నా, మే 4 (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో విపక్షా లపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాగ్బాణాల జోరు పెరుగుతోంది. బీహార్‌లోని దర్భంగా లో శనివారంనాడు జరిగిన ఎన్నికల సభలో ఆర్జేడీ చీఫ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఘాటు విమర్శలు చేశారు.




## ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్

**నేడు రాష్ట్రానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

**ఉదయం 11గంటలకు నిర్మల్‌లో ప్రచారసభ**

**సాయంత్రం అలంపూర్‌లో మరో సభలో ప్రసంగం**

హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు): తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మరో వారం రోజుల సమయమే ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరును మరింత పెంచింది.




కాంగ్రెస్ అధిష్టాన పెద్దలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ,

మిగతా 2లో..

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు



- ఇది నిజం కాదని బిజెపి నేతలు చెప్పడం లేదు
- ఆర్‌ఎస్‌ఎస్ విధానాలు అమలు చేసే యత్నం
- రుణమాఫీ చేసి తీరుతాం..హరీష్ రెడీగా ఉండు
- కరెంట్ కోతలపై కెసిఆర్ విమర్శలు అర్థరహితం
- 7లక్షలకోట్లు అప్ప చేసి పెట్టిన ఘనుడు కెసిఆర్
- భద్రాద్రి కొత్తగూడెం సభలో సిఎం రేవంత్ వెల్లడి



2లో..

## భానుడి భగభగలు

**46 డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదు**



హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు): రాష్ట్రంలో భానుడు నిప్పులు కక్కుతున్నాడు. భానుడి భగభగలకు, వడగాలులకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నేటి వరకు రాష్ట్రం లో 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మరో 4 రోజుల్లో 48 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడిం చింది. ఉదయం 7 గంటల

మిగతా 2లో..

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

**లోయలో పడ్డ కారు..నలుగురు విద్యార్థుల మృతి**

డెహ్రాడూన్,మే4 (ప్రజా మంటలు): టూర్‌కు వెళ్లిన ఐదుగురు విద్యార్థులు ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద సంఘటన ఉత్తరాఖండ్ లోని.. పానీ వాలా బ్యాండ్ సమీపంలో



చోటు చేసుకుంది. డెహ్రాడూన్ ఐఎమ్ఎస్ కాలేజీకి చెందిన నలుగురు అబ్బాయిలు, ఇద్దరు అబ్బాయిలు టూర్‌కు వెళ్లారు. అక్కడ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో పానీ వాలా బ్యాండ్ సమీపంలో లోతైన గుంటలో కారు పడిపోయింది. దీంతో కారులో ఉన్న ఆరుగురిలో

మిగతా 2లో..

## నేడు నీట్ ప్రవేశ పరీక్ష

**నిముషం ఆలస్యం అయినా నో ఎంట్రీ**



హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు): దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5న నీట్ యూజీ-2024 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఆదివారం మే 5న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.20 గంటల మధ్య జరుగుతుంది.

మిగతా 2లో..

## రోహిత్ వేముల కేసు పునర్విచారణ



హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య కేసును తిరిగి విచారించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు డిజిపి ప్రకటన చేశారు. దేశవ్యాప్తంగా ఎంతటి దుమారం రేపిందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. తాజాగా.. ఈ కేసుపై తెలంగాణ హైకోర్టులో శు క్రవారం విచారణ జరిగింది. ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న ఈ కేసు విచారణను ముగిస్తున్నట్లు పోలీసులు హైకోర్టుకు తెలిపారు. రోహిత్ వేముల ఆత్మహత్యకు వీసీ

మిగతా 2లో..

## రాహుల్ యువరాజు అయితే మోడీ చక్రవరి

**ప్రజలకోసం పాదయాత్ర చేసిన ఘనత రాహుల్‌ది**

**మోడీ మాత్రం రాజప్రసాదం వీడి రాని నిరంకుశ నేత**

**గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక ఘాటు విమర్శలు**



అహ్మదాబాద్,మే4 (ప్రజా మంటలు): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన సోదరుడు రాహుల్ గాంధీని యువరాజు గా సంబోధిస్తుండటంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం రాహుల్ 4,000 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే, ప్రధాని మోదీ తన రాజభవనంలో కూర్చుని రైతుల దుస్థితిని పట్టించుకోవడం లేదని గుజరాత్‌లోని బనస్‌కాంతలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ అన్నారు. నా సోదరుడిని ఆయన షెహజాదా అని పిలుస్తారు. నా సోదరుడు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలను కలుసుకున్నారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. మరోవైపు, మన చక్రవర్తి నరేంద్ర మోదీ రాజభవనాల్లో ఉంటారు. నిస్సహాయ రైతులు, మహిళల అవస్థలు ఆయనకు ఏ విధంగా అర్థమవుతాయి? అధికారం ఆయన చుట్టూ ఉంది. ఆయన చుట్టూ ఉండే వాళ్లు ఆయనను చూసి భయపడిపోతుంటారు. ఎవరూ ఆయనకు ఒక్క మాట కూడా చెప్పలేరు. ఎవరైనా ఒకవేళ తన గొంతు వినిపించాలనుకున్నా వారి గొంతు అణగదొక్కేస్తుంటారు' అని ప్రియాంక చెప్పారు. ప్రధానమంత్రి బడా వ్యక్తుల గురించే పట్టించుకుంటారు కానీ సామాన్య ప్రజానీకం గోడు ఆయనకు అక్కర లేదని ప్రియాంక విమర్శించారు. గుజరాత్ ప్రజలు మోదీని గౌరవించి ఆయనకు అధికారం కట్టబెట్టారని, కానీ ఆయన బడా వ్యక్తుల గురించే ఆలోచిస్తుంటారని అన్నారు. మోదీ కనీసం ఒక్క రైతునైనా కలుసు కోవడం మీరు ఎప్పుడైనా చూశారా? వారిని కలుసుకునే ప్రయత్నం కూడా చేయరు. ఎన్నికలు ముంచుకొచ్చి. తమకు ఓట్లు రావని తెలుసుకున్న తర్వాత ప్రధాని మోదీ చట్టాలను మారుస్తామంటున్నారని ఆక్షేపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కోరుకుంటోందని ప్రియాంక ఆరోపించారు. 'ప్రజలకు రాజ్యాంగ హక్కులు ప్రసాదించింది. అన్నింటికంటే పెద్ద హక్కు ఓటు హక్కు. రిజర్వేషన్ హక్కుతో పాటు ప్రశ్నించే హక్కు, ఆందోళన చేసే హక్కు దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించింది. అందువల్లే రాజ్యాంగాన్ని మారుస్తామంటూ బీజేపీ నేతలు చెబుతున్నారు.

మిగతా 2లో..




## ఎన్నికల తరవాత బిఆర్‌ఎస్ కనుమరుగు

**మరో 20 మంది ఎమ్మెల్యేలు చేరుతారు: ఉత్తమ్**

నల్లగొండ,మే4 (ప్రజా మంటలు): ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి సుమారు 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని మంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డి అన్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ కనుమరుగై పోతుందన్నారు. గత ఎన్నికల్లో 109 సీట్లు వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో కేవలం 39 సీట్లకు మాత్రమే పరిమితమైంది..ఇప్పటికే నలుగురు కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజేపీలకు డిపాజిట్లు కూడా దక్కబోవన్నారు ఉత్తమ్.

మిగతా 2లో..

## ప్రజా నాడి




## బి.ఆర్.ఎస్.కు రాజీనామా చేసిన మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్



**న్యూఢిల్లీ మే 04 (ప్రజామంటలు):** మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామ చేశారు. ఆయనతో పాటు చేరిన మెదక్ జిల్లా సీనియర్ నాయకులు మహమ్మద్ మొహియిద్దీన్, వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గ నాయకులు, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు తీగల లక్ష్మణ్ గౌడ్ పార్టీ నుంచి దూరమవుతున్నారు.

**ఆనంద్ భాస్కర్ రాజీనామా పూర్తి పాఠం:**

తెలంగాణ రథ సారథి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి నాయకత్వంలోని ప్రాంతీయ ఉద్యమ పార్టీ లో 2022 అక్టోబర్ ఆఖరు నుంచి కేవలం గడపలోకి అడుగు పెట్టి, వేచి ఉన్నట్లు సాగిన అనుబంధాన్ని నేటి నుంచి నేను తుంచు కుంటున్నాను. నన్ను చాలా మర్యాదగా స్వాగతించి, తన అక్కున చేర్చుకుని, ఆప్యాయంగా చూసుకున్న శ్రీ కేసిఆర్ గారికి, నిరంతరం ఎంతో గౌరవ ప్రదంగా నన్ను సంభోదిస్తూ ఉండే పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీ తారక రామారావు గారికి, అన్నా అనే పదం వీడకుండా, అనాదిగా ఆదరణ చూపే శ్రీ తన్నీరు హరీష్ రావు గారికి, అందులోని మిగతా పెద్దలు, మిత్రులందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

నాతో పాటు చేరిన మెదక్ జిల్లా సీనియర్ నాయకులు శ్రీ మహమ్మద్ మొహియిద్దీన్, వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గ నాయకులు, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ తీగల లక్ష్మణ్ గౌడ్ పార్టీ నుంచి దూరమవుతున్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కీలక దశలో ఉద్యమ, రాజకీయ పార్టీగా ప్రత్యేక భూమిక సాధించి, తొమ్మిదేళ్ళు తనదైన శైలితో అనేక విజయాలతో పాలన సాగించిన శ్రీ కేసిఆర్ గారికి తన శక్తి, తన లోపం పూర్తిగా తెలుసు. దూరమవుతూ దూషించడం నా తీరు కాదు, నా వల్ల కాదు. నిర్మాణ శైలి, వ్యవహార శైలి గమనించి పార్టీ కార్యకలాపాల లో వీలయినంత నేను దూరమే ఉన్నాను. గత అసెంబ్లీ ఎన్నికలలో మునుగోడు నియోజక వర్గ పరిధిలో సమన్వయ పాత్ర వినా, నా సేవలు వారికి అవసరం కాలేదు. సేనలు, శ్రేణులు వారికి నిండుగా ఉన్నాయి. అన్ని రకాల ప్రణాళికలు, వ్యూహాలు వారి వద్ద ఉండే ఉంటాయి. వారికి నాలాంటి వారి అవసరం మున్ముందు కూడా ఉంటుందని నాకు అనిపించలేదు. అందుకే కేవలం నేను ప్రవేశిస్తున్నప్పుడు కప్పిన వారి గులాబీ కండువను హైదరాబాద్ లోని వారి తెలంగాణ భవన్ కు వినమ్రంగా పోస్టు ద్వారా తిరిగి పంపిస్తున్నాను.

### అమిత్ షా ఫేక్ వీడియో కేసు

## అరుణ్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

న్యూఢిల్లీ,మే4 (ప్రజా మంటలు): కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫేక్ వీడియో కేసులో తెలంగాణకు చెందిన అరుణ్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్పిరిట్ ఆఫ్ కాంగ్రెస్ పేరిట సోషల్ మీడియాలో అరుణ్ రెడ్డి యాక్టివ్‌గా ఉన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ సమన్వయకర్తగానూ ఆయన పనిచేస్తున్నారు. పాటియాలా కోర్టు జడ్జి నివాసంలో గతరాత్రి అరుణ్‌ను ఢిల్లీ పోలీసులు హాజరు పరిచారు. అరుణ్ రెడ్డిని మూడు రోజుల పాటు



మొదటి పేజీ తరువాయి

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు







కొత్తగూడెం,మే4 (ప్రజా మంటలు): రిజర్వేసన్ల రద్దు చేస్తారని తాము చెబుతుంటే తెలంగాణ బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్ల రద్దు ప్రధానాంశంగా ఉందన్నారు. ఈ రెండు వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెం జనజాతర సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఆగస్ట్ 15 నాటికి రైతుల రెండు లక్షల రుణమాఫీ చేసి, చూపుతామని, హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని మరోమారు సవాల్ చేశారు. అలాగే కెసిఆర్ కరెంట్ కోతలపై చేస్తున్న విషప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. భాజపాలో చేరతారని మేం మొదటి నుంచి చెబుతున్నాం. కేంద్రంలో భాజపా చేసిన అన్ని చట్టాలకు భారాస మద్దతిచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందు కు ఆ రెండు పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందాం రండి. రైతు భరోసా ఆగిపోయిందని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 9 లోగా ఒక్క రైతుకైనా బకాయి ఉంటే క్షమాపణ చెబుతా. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ అమలు చేసి హరీశ్‌రావు నోరు మూయిస్తాం అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. కేసీఆర్ వైఖరిని ఖమ్మం జిల్లా ప్రజలు ముందే పసిగట్టారు. అందుకే 2014, 2019, 2023లో భారాసను దూరం పెట్టారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులు.. ముందుచూపు ఎక్కువ. పదేళ్ల పాటు తెలంగాణకు ద్రోహం చేసింది భాజపానే. ఈ పదేళ్లలో రాష్ట్రానికి ఒక్కటైనా ఇచ్చారా? రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శే చెప్పారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకునేందకు కాంగ్రెస్‌ను గెలిపించాల న్నారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన కాషాయ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. రూ.7 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ మాకు అప్పగించారు. భట్టి విక్రమార్క గట్టి వ్యక్తి కాబట్టి నిధులు సర్దుతున్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు రద్దు కావని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సింగరేణినీ కాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మూసివేసిన, కాలం చెల్లిన ధర్మల్ పవర్ స్టేషన్‌లను అందుబాటు లోకి తీసుకుని వస్తామన్నారు. ఫాం హౌస్ కి వెళ్లి వచ్చిన కేసీఆర్ పదేళ్లు మొద్దు నిద్ర పోయారన్నారు. సింగరేణి నీ కాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం రెప్పపాటు కూడా కరెంట్ పోకుండా ఇస్తున్నామన్నారు. కొత్తగూడెం స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు. రిజర్వేషన్ తొలగించడానికి బీజేపీ చేసిన ప్రయత్నం గురించే సీఎం రేవంత్ చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి పై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసుల పేరుతో అప్పాల్ మీరు ఢిల్లీకి పిలిపిస్తే మేము భయపడతామా? అన్నారు. తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.కార్యక్రమంలో , మంత్రులు తుమ్మల, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపి అభ్యర్థులు రఘురామిరెడ్డి, నాయక్‌లు కూడా పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబ పార్టీ

## బిజెపి మాత్రమే దేశం కోసం పనిచేసే పార్టీ

## మేధావులతో సదస్సులో మాజీ గవర్నర్ తమిళిసై



సంగారెడ్డి,మే 4 (ప్రజా మంటలు): కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకునేది బీజేపీ మాత్రమే అని మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు తమిళ సై హాజరై ప్రసంగించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసింది ఏమీ లేదన్నారు. అస్సలు ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివృద్ధి కేవలం మోదీతోనే సాధ్యమని.. అందుకే దేశ ప్రజలు మోదీని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని... బీఆర్ఎస్‌తో అస్సలు కాదన్నారు. ఏ పార్టీకి ఓటు వేసిన గెలిచేది మాత్రం మోదీనే అని తమిళ సై ధీమా వ్యక్తం చేశారు. 'చాలా మంది మీరు గవర్నర్ పదవికి ఎందుకు వదిలేశారు అడిగిన వారికి ఒక్కటే చెపుతున్న ... ప్రజలతో ఉండటానికి ప్రజల కోసం పని చేయడానికి, ప్రత్యక్షంగా ప్రజలతో ఉండాలని అంతేకాక తెలంగాణ ప్రజలు అందరి నన్ను సోదరిగా స్వీకరించారు. ఆ ప్రేమ కోసం గవర్నర్ పదవిని కూడా వదిలేశా' అని తమిళ సై సౌందర్ రాజన్ వివరించారు.

మొదటి పేజీ తరువాయి

# బి.ఆర్.ఎస్.కు రాజీనామా చేసిన మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్


**నా భవిష్యత్ కార్యాచరణ:**

రాజకీయ, సామాజిక కార్యకర్తగా, తెలంగాణ సాధనలో నేను నిర్వహించిన పాత్రకు అనుగుణంగా, నా రాష్ట్ర భవిష్యత్తు కోసం నాదైన ఉడుతాభక్తి పాత్ర నేను నిర్వర్తిస్తూనే ఉన్నా, సదా నిర్వర్తిస్తూనే ఉంటాను. శ్రీమతి సోనియా గాంధీ గారి ప్రోత్సాహంతో వారి హయాంలో దేశవ్యాప్త జనాభా గణనలో కుల జన గణన జరిగింది. కానీ దానిని మన్మోహన్ సింగ్ గారి ప్రభుత్వం సాంకేతిక లోపాలు చూపుతూ, ప్రకటించ లేకపోయారు. తర్వాత అప్పటి అధికార పార్టీలోనే ఉండి, ప్రధానిని తన పుట్టినరోజు కానుకగా కుల జన గణన చేపట్టమని 2021 ఆగస్టులోనే బహిరంగ లేఖ ద్వారా నేను చేసిన అభ్యర్ధన కలిగించిన సంచలనం నేడు చైతన్యంగా మారింది. జాతీయ యువ సంచలనం శ్రీ రాహుల్ గాంధీ గారు గొంత్తెత్తడం తో, సార్వత్రిక ఎన్నికలలో రణనినాదమై, జాతీయ స్థాయి ఆకాంక్షగా ప్రభావం చూపుతున్నది. తెలంగాణ రాష్ట్రం మొదటి నుంచి ఈ అంశంలో ముందున్నది. శ్రీ కేసిఆర్ గారి హయాంలో సకల జనుల సర్వే అదే. కానీ చేప్పుకోలేక పోయారు. తాజాగా అధికార మార్పిడి జరిగిన వెంటనే, శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రశంసనీయంగా తెలంగాణ రాష్ట్ర పరిధిలో కుల జన గణనకు కార్యాచరణ చేపట్టింది. వెనుకబడిన బలహీన వర్గాల ఆకాంక్షల సాధన కోసం, ఇలాంటి సామాజిక భద్రత, సామాజిక న్యాయ ఉద్యమాలలో నాదైన పాత్ర పోషిస్తాను. హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా కొల్లగొట్టాలని, తెలంగాణ అభివృద్ధి ని అడ్డగించాలని ఓర్వలేని వారి మబ్బులు ముసురుకుంటున్నాయి. తెలంగాణ భౌగోళిక స్వరూపం, ప్రగతి రక్షణ కోసం ప్రజాభిప్రాయాన్ని కూడగట్టేందుకు, నా చేనేత సామాజికవర్గ ఉపాధి సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తాను. అందుకోసం తెలంగాణ సబ్బండ వర్గాల సకల జనుల ఆశీర్వాదం నేను కోరుకుంటున్నాను అన్నారు.

# కరసేవకులను దహనం చేసిన వారికి లాలూ అండ



2002 గోద్రా రైలు దహనం ఘటనను ప్రస్తావిస్తూ, కరసేవకులను సజీవ దహనం చేసిని వారిని రక్షించేందుకు సోనియాగాంధీ హయాంలో లాలూ ప్రసాద్ యాదవ్ ప్రయత్నించారని ఆరోపించారు. కల్లోలిత సమయాల్లో కూడా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడటం విపక్షాలకు ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. బుజ్జగింపు రాజకీయాల కారణంగానే బీహార్ షెహజాదా (తేజస్వి యాదవ్) తండ్రి (లాలూ) గోద్రా రైలు దహనకాండకు పాల్పడిన వారిని కాపాడే ప్రయత్నం చేశారని, సోనియాగాంధీ హయాంలో ఇది జరిగిందని ప్రధాని చెప్పారు. పశుగ్రాసం కుంభకోణంలో దోషి అయిన లాలూ అప్పుడు రైల్వే శాఖ మంత్రిగా ఉన్నారని తెలిపారు. ఆయన ఒక దర్యాప్తు కమిటీని కూడా వేశారని, గోద్రా అమానుష ఘటనకు పాల్పడినట్టు చెబుతున్న వారిపై క్రిమినల్ ఆరోపణల్లో నిజం లేదంటూ నివేదిక తెప్పించుకున్నారని, అయితే ఆ నివేదికను కోర్టు చెత్తబుట్టలో పడేసిందని మోదీ చెప్పారు. రాహుల్, తేజస్వి యాదవ్ పేర్లను ప్రధాని నేరుగా ప్రస్తావించకుండా వారిపై వ్యంగ్యోక్తులు గుప్పించారు. 'ఢిల్లీలో ఒక యువరాజు ఉన్నాడు. పాట్నాలో కూడా ఒక యువరాజు ఉన్నాడు. ఒక యువరాజు చిన్నప్పటి నుంచి ఈ దేశాన్ని తన రాజ్యంగా అనుకుంటూ ఉంటాడు. మరో యువరాజు బీహార్ తన రాజ్యం అనుకుంటాడు. ఇద్దరి రిపోర్టు కార్డులు కూడా ఒక్కటే. స్కాములు, ఆటవిక పాలన తప్ప వారి ప్రోగ్రస్ కార్డులో ఏవీ కనిపించవు' అని మోదీ విమర్శించారు. ముస్లింలకు రిజర్వేషన్లు అంటూ రిజర్వేషన్ల అంశాన్ని 'ఇండియా' కూటమి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. మతం పేరుతో రిజర్వేషన్లు ఉండరాదనే బాబా సాహెబ్ అంబేద్కర్, తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అభిప్రాయాలకు భిన్నంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారని తప్పుపట్టారు.



# రోహిత్ వేముల కేసు పునర్విచారణ

అప్పారావుకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులు నిర్దారించారు. 2016లో రోహిత్ వేముల ఆత్మహత్యకు పాల్పడగా.. ఆత్మహత్యకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదని పేర్కొన్నారు. దీంతో ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని తేల్చారు. అంతేకాదు.. రోహిత్ వేముల ఎస్సీ సామాజికవర్గానికి చెందిన యువకుడు కాదని కోర్టుకు సమర్పించిన రిపోర్ట్‌లో పేర్కొన్నారు. అయితే, రోహిత్ వేముల ఆత్మహత్య కేసును క్లోజ్ చేయడంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం యూనివర్సిటీలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీంతో కేసును మరోసారి దర్యాప్తు చేయాలని పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. కేసును రీఓపెన్ చేయాలని తెలంగాణ డీజీపీ రవిగుప్తా నిర్ణయించారు. ఈ క్రమంలోనే పునర్విచారణకు అనుమతి కోరుతూ కోర్టులో తెలంగాణ పోలీస్ శాఖ పిటిషన్ దాఖలు చేయనున్నది.

## సిఎం రేవంత్‌ను కలిసిన రోహిత్ తల్లి

## న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడి



హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రోహిత్ వేముల ఆత్మహత్య కేసును తెలంగాణ పోలీసులు క్లోజ్ చేశారు. ఆయన ఎస్సీ కాదని, ఫేక్ సర్టిఫికెట్ కారణంగానే సూసైడ్ చేసుకుని ఉంటాడని పేర్కొంటూ కేసును క్లోజ్ చేస్తున్నట్లు కోర్టుకు తెలిపారు. దీనిపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులతో పాటు వివిధ సంఘాలు, రోహిత్ వేముల తల్లి రాధిక వేముల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం హెచ్ సీయూ ఎదుట భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఎనిమిదేళ్లుగా కొనసాగిన దర్యాప్తును నిలిపివేయడం, రోహిత్ వేముల ఎస్సీ కాదని తేల్చడంపై మండిపడ్డారు. ఈ విషయంపై రాధిక వేముల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. తన కొడుకు ఆత్మహత్యకు పాల్పడేందుకు కారణమైన వారికి చట్టపరంగా శిక్ష పడేలా చూడాలని అభ్యర్థించారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఓ వినతిపత్రం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. రోహిత్ వేముల ఆత్మహత్య కేసు ఇప్పటికే రీఓపెన్ చేయించామని వివరించారు. రోహిత్ మరణానికి కారణమైన వాళ్లకు శిక్ష పడేలా చూస్తామని, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కేసును రీ ఓపెన్ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాధిక వేముల కృతజ్ఞతలు తెలిపారు.

## రాహుల్ యువరాజు అయితే మోడీ చక్రవరి

ఇది కచ్చితంగా ప్రజల హక్కులను ఊడలాక్కోవడమే అవుతుంది' అని ప్రియాంక విమర్శించారు. ప్రపంచంలోనే విలక్షణ వ్యక్తిత్వం కలిగిన మహాత్మాగాంధీ ఈ గుజరాత్ గడ్డపైనే పుట్టారని, సర్దార్ పటేల్, వీర్ రాంచోడ్ రబ్రి కూడా ఇక్కడే జన్మించారని గుర్తు చేశారు. బ్రిటిషర్ల నుంచి స్వాతంత్య్రం కోసం ఎందరో గొప్ప వ్యక్తులు పోరాటం చేశారని, దేశ విముక్తి తర్వాత రాజ్యాంగాన్ని ప్రసాదించారని, రాజ్యాంగం గొప్పతనాన్ని అందరూ గుర్తించాలని కోరారు.

# భానుడి భగభగలు

నుంచే భానుడు ప్రతాపం చూపుతుండటంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండుటెండలకు తోడు ఉక్కపోత కూడా ఎక్కువవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో రెడ్ అలెర్ట్, మరికొన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్‌లు కొనసాగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరిస్తోంది. ఇవాళ అత్యధికంగా జగిత్యాల జిల్లా అల్లిపూర్‌లో 46.8 డిగ్రీలు, కరీంనగర్ జిల్లా వీణవంకలో 46.8, నల్లగొండ జిల్లా తెల్దేవారపల్లెలో 46.7, నారాయణపేట జిల్లా ఉట్కూర్‌లో 46.4, నిజామాబాద్ జిల్లా జకోరాలో 46.4, మంచిర్యాల జిల్లా నాస్‌పూర్‌లో 46.3, పెద్దపల్లి జిల్లా ఈసల తక్కళ్లపల్లిలో 46.1, కామారెడ్డి జిల్లా ఏలుపుగొండలో 45.9, జోగులాంబ గద్వాల జిల్లా వడ్డపల్లిలో 45.9, మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేమాన్‌లో 45.8, సూర్యాపేట జిల్లా మామిళ్లగూడెంలో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

# అరుణ్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

పోలీస్ కస్టడీకి జడ్జి అనుమతి ఇచ్చారు. అరుణ్ రెడ్డిని అమిత్ షా ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులు విచారిస్తున్నారు. సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడంతో అరుణ్ రెడ్డి ఫోన్లను ఢిల్లీ పోలీసులు సీజ్ చేశారు. కాగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగానికి సంబంధించిన వీడియో మార్ఫింగ్‌కు పాల్పడి వైరల్ చేశారనే ఆరోపణల కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకోరాదని పేర్కొంటూ ఢిల్లీ పోలీసులకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. టీపీసీసీ సోషల్ మీడియా విభాగానికి చెందిన మన్నె సతీశ్‌తో పాటు ఆస్మా తస్లీం, అంబాల శివకుమార్, నవీన్, కోయ గీత, పెండ్యాల వంశీకృష్ణలు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరంతా శుక్రవారం హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే'ఫేక్ వీడియోకు సంబంధించి హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు రని.. తిరిగి అవే ఆరోపణలపై ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేసి మాకు నోటీసు జారీ చేశారని నిందితులు తెలిపారు. సీఆర్పీసీ సెక్షన్ 91/160 కింద జారీచేసిన ఈ నోటీసులను కొట్టేయాలి' అని పేర్కొంటూ లంచ్‌మోషన్ రూపంలో పిటిషన్ దాఖలు చేశారు.

# నేడు నీట్ ప్రవేశ పరీక్ష

ఇప్పటికే అడ్మిట్ కార్డులను విడుదల చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పరీక్ష నిర్వహణకు అన్ని సన్నాహాలు పూర్తి చేసింది. ఈ పరీక్షకు 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంగ్లీష్, హిందీ, తెలుగు కాకుండా, ఈ పరీక్ష మొత్తం 13 భాషలలో పెన్,పేపర్ విధానంలో నిర్వహించ బడుతుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రతి ఏడాది ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అభ్యర్థులు పరీక్ష మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. నిబంధనలకు, షరతులకు పరీక్ష నిర్వహణ కు సంబంధించిన నీట్ ఉమ్మడి వరంగల్ జిల్లా సిటీ కోఆర్డినేటర్ మంజుల దేవి వివరాలను వెల్లడించారు. నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ అన్నారు. పరీక్షకు 5205 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో 9 పరీక్ష కేంద్రాలున్నాయన్నారు. ఉదయం 11:30 నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక ఐడెంటిటీ ప్రూఫ్ వెంట తీసుకురావలసి ఉంటుందన్నారు.

# ఎన్నికల తరవాత బిఆర్ఎస్ కనుమరుగు

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదని చెప్పారు. బీజేపీ మతాల మధ్య చిచ్చు పెట్టి మతతత్వ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసివేస్తారని.. కాంగ్రెస్ వస్తే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కలిపిస్తుందన్నారు. రిజర్వేషన్లు పెంచడానికి ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంటులో చర్చించానని చెప్పారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డిని ఐదు లక్షల మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

ఐదుగురు మృతి చెందారు. నాన్సీ అనే యువతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయాలపాలైన యువతిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న యువతి పరిస్థితి విషమంగా ఉందని.. ఎస్పీ సిటీ ప్రమోద్ కుమార్ తెలిపారు.

# ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్

ప్రియాంక గాంధీలు తెలంగాణకు రానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండుసార్లు రాష్ట్రంలో రాహుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించేలా కాంగ్రెస్ షెడ్యూల్‌ను రూపొందించింది. ఆదివారం రాహుల్ రాష్ట్రానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ ఉండనుంది. అలాగే ఎన్నికలకు నాలుగు రోజుల ముందు మరోసారి రాహుల్ తెలంగాణకు రానున్నారు. ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9వ తేదీన సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు. మరోవైపు ప్రియాంక గాంధీ కూడా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అయితే ప్రియాంక ప్రచార షెడ్యూల్‌లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. 6న సాయంత్రం ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. 7న ఉదయం 11 గంటలకు కామారెడ్డి సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్‌పల్లిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. అలాగే 8న భువనగిరి లేదా వరంగల్‌లో నిర్వహించే సభలో ప్రియాంక పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రోడ్ షోలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఇరువురు అగ్రనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటంతో రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆయా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.

## ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు):
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చేశారు. ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడిగా చేర్చుతో కోర్టులో మెమో దాఖలు చేశారు. ప్రభాకర్ రావుతో పాటు ప్రైవేట్ వ్యక్తిని ఖాకీలు నిందితుడిగా చేర్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్‌తో పాటు ప్రైవేట్ వ్యక్తి పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఎస్ఐబీలోని హార్డ్ డిస్క్ ధ్వంసంలో ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అని.. ఆయన ఆదేశాలతోనే ప్రణీత్ రావు హార్డ్ డిస్క్ ధ్వంసం చేసినట్లు విచారణలో బయటపడింది. ప్రభాకర్ రావు చెప్పిన నెంబర్లను ప్రణీత్ రావు టాపింగ్ చేసినట్లు బయటపడింది. ఫోన్ ట్యాపింగ్ కేసు తర్వాత ప్రభాకర్ రావు అమెరికా వెళ్ళిపోయారు. దీంతో ప్రభాకర్ రావు కోసం ఇప్పటికే పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే.

## రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపిల శుష్క వాగ్దానాలు

### ఆగ్రా ఎన్నికల ప్రచారంలో మండిపడ్డ మాయావతి

ఆగ్రా,మే4(ప్రజా మంటలు):
రిజర్వేషన్లపై బీజేపీ, కాంగ్రెస్ శుష్క వాగ్దానాలు చేస్తున్నాయని, ఏ పార్టీ కూడా ఈ ప్రయోజనాలు ఉద్దేశించిన వర్గాలకు చేరాలనుకోవడం లేదని బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి శనివారం ఎద్దేవా చేశారు. ఆగ్రాలో ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ తోపాటు సమాజ్‌వాది కూడా ప్రభుత్వ ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయడానికి అసమర్థ ప్రయత్నాలు చేశాయని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వుడు కేటగిరీల్లో ఖాళీలు భర్తీ కావడం లేదని, ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్ వాది ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్లు ముగిశాయని పేర్కొన్నారు. అయితే ఈ విషయాన్ని తమ పార్టీ పార్లమెంట్‌లో లేవనెత్తిందని చెప్పారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం చట్టం సవరించాలని తాము ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని, అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీతో కుమ్మక్కై అడ్డుకోవడంతో ఈ బిల్లు తీర్మానం కాకుడా మురిగిపోయిందని చెప్పారు. ఆగ్రా బీఎస్పి అభ్యర్థులు ఆగ్రా (పూజా అమ్రోహి), ఫతేపూర్ సిక్రీ (రామ్ నివాస్ శర్మ), హత్రాస్ (హేమ్‌బాబు) లకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. జాతవ్, బ్రాహ్మిన్, ధంగర్ కులాల నుంచి తమ పార్టీ ప్రాతినిధ్యం కల్పించిందని మయావతి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న ఆహార ధాన్యాలను ఆసరా చేసుకుని బీజేపీ ఓటర్లను ఓట్లు కోరడాన్ని మాయావతి తీవ్రంగా విమర్శించారు. ఉచిత రేషన్ బీజేపీ నుంచి లేదా నరేంద్రమోడీ జేబు నుంచి రాలేదని, ప్రజలు కడుతున్న పన్నుల నుంచే వస్తోందని గుర్తు పెట్టుకోవాలని ప్రజలను కోరారు. కేంద్రంలో బీఎస్పి అధికారం లోకి వచ్చేలా అవకాశం కల్పిస్తే విపక్షాల ప్రభుత్వాలకు భిన్నంగా క్షేత్రస్థాయి నుంచి పనులు జరిగేలా చూస్తామన్నారు. మతం పేరిట సాగుతున్న ముస్లింల అణచివేత ఆగాలన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటివేవీ సాగనీయలేదన్నారు.

## ఎన్నికల వేళ భారీగా నగదు, నగలు పట్టివేత

### సింహభాగం హైదరాబాద్‌లోనే గుర్తింపు

### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు):
తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఇప్పటి వరకు పెద్ద ఎత్తున నగదు పట్టుబడుతూనే ఉంది. అయితే కేవలం హైదరాబాద్ పరిధిలోనే భారీ మొత్తంలో డబ్బులు పట్టబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల నేతలు ఇప్పటికే ప్రచారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులు ఇతర రవాణా మార్గాల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు. ప్రత్యేక బృందాలుగా విడిపోయి అన్ని జిల్లాల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు రూ.21 కోట్ల 85 లక్షల 37 వేల 377 నగదుతో పాటు 16 కోట్ల 70 లక్షల 35 వేల 260 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 26,576.325 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని సీజ్ చేశారని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఎన్నికల కోడ్?ను ఉల్లంఘించినందుకు 276 మందిపై కేసులు నమోదు చేసి 274 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 582 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని తెలిపారు. 376 మందిపై ఎఫ్ఐఆర్?లు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఎంసిసి ఉల్లంఘనలపై 38 ఫిర్యాదులు రాగా, అన్నింటిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ఎన్నికల అధికారి.కేవలం గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.14 లక్షల 582 నగదు, 3,55,584/-రూపాయల విలువైన వస్తువులను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 59.76 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని, 6 కేసులు నమోదు చేసి 7 మందిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 10 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, 7 ఎఫ్ఐఆర్?లు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 5,75,58,955/-, పోలీస్, ఐటి శాఖ ద్వారా రూ.15,79,84,182/-, ఎస్ఎస్?టి బృందాల ద్వారా రూ.29,94,240/- నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

### పాతిపెట్టాలనుకున్న ..పసిగుడ్డును కాపాడిన వైద్యులు

వరంగల్,మే4 (ప్రజా మంటలు): అప్పుడే పుట్టిన ఓ పసి గుడ్డును భూమిలో పాతిపెట్టి చంపాలని చూశారు. దీనిని ఓ లారీ డ్రైవర్ గమనించి, స్థానికులకు సమాచారం ఇవ్వడంతో శిశువు ప్రాణాలు దక్కాయి. హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ శివారులో అప్పుడే ఓ పుట్టిన నవజాత శిశువును గుర్తు తెలియని వ్యక్తులు పాతిపెట్టారు. కాగా పక్కనే ఉన్న ఓ లారీ డ్రైవర్ భూమిలో శిశువు కదలికలను గమనించి, స్థానికులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకుని మట్టిలో నుంచి పసి గుడ్డును బయటకు తీశారు. ప్రాణంతోనే ఉండటంతో వెంటనే నీళ్లతో శుభ్రం చేసి వరంగల్ ఎంజీఎం తరలించగా డాక్టర్లు సరైన చికిత్స అందించి ఆ పసిపాప ప్రాణాలు నిలిపారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా ప్రభుత్వ పనితీరు

### రేవంత్‌వి చిల్లర మాటలు..ఉద్దెర పనులు

### మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు



రాజన్న సిరిసిల్ల,మే4 (ప్రజా మంటలు):
తెలంగాణ ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చినప్పుడు నేను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఆశించింది.. ప్రభుత్వం నుంచి ఏందంటే.. నాలుగు మంచి మాటలు, చేసిన తప్పుని సరిదిద్దుకునే విధంగా మాట్లాడుతారని ఆశించాను. కానీ ఈ సీఎం వైఖరి గత నాలుగున్నర నెలలుగా చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు. ఒక పిచ్చోడి చేతిలో రాయి పెట్టినట్లు అనిపిస్తుంది. కేసీఆర్‌కు ఉల్టా పని చేసే విధంగా రేవంత్ ప్రవర్తిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను తీసేస్తాం అంటున్నాడు రేవంత్ రెడ్డి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేశారు. కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టాం. అదే విధంగా మొదట కొన్ని జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, స్థానిక నాయకులు పోరాటం చేసి సాధించుకున్న జిల్లాలు ఉన్నాయి. అందులో రాజన్న సిరిసిల్ల ఒకటి. ఆనాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. అధికార వికేంద్రీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వరకు అందాయి. ప్రజలకు లాభం జరిగింది. కానీ కేసీఆర్‌కు ఉల్టా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. 3 వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకు నిలబెట్టారు. చేనేతలకు కేసీఆర్ గౌరవాన్ని కల్పించారు. రేవంత్ వచ్చిన తర్వాత రంజాన్ తోఫా, బతుకమ్మ చీర, క్రిస్మస్ కానుక కట్ అయ్యాయి. కేసీఆర్ 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెడితే దానికి రేవంత్ దండ వేయలేదు. నివాళులర్పించకుండా చేశారు.. అంబేద్కర్‌ను చెరలో పెట్టినట్టు రేవంత్ రెడ్డి అగౌరవపరిచాడు. నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటైన కొత్త జిల్లాలను కచ్చితంగా కొనసాగించాలి. కొనసాగించకపోతే ప్రజా ఉద్యమం తప్పుదు. బీఆర్ఎస్ పార్టీనే నాయతక్వం వహిస్తుందని హెచ్చరిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్‌కు ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి 33 జిల్లాల్లో ఏ జిల్లాలు కొనసాగిస్తారు.. ఏ జిల్లాలు తొలగిస్తారో స్పష్టం చేయాలి.
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీనంరగ్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉన్నాయి. ఈ రెండింటిలో ఏది ఉంచుతారో చెప్పాలి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ ఉన్నాయి. ఈ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు ఉన్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఏ రెండు జిల్లాలు ఎత్తేస్తారో చెప్పాలి. ఇవాళ పరిపాలన పిచ్చోడి చేతిలో రాయి ఉన్నట్లు ఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకరణ చేయాలి. ఇంకా కొత్త డివిజన్లు, మండలాలు మున్సిపాలిటీలు



ఏర్పాటు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇకనైనా చేసిన తప్పుకు చెంపలు వేసుకుని బుద్ధి తెచ్చుకోవాలి రేవంత్. నేతన్నల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. పిచ్చి వాగుడు మానుకొని నేతన్నలకు ఆర్డర్లు ఇవ్వండి.. మీకు దమ్ముంటే 6 వేల కోట్ల ఆర్డర్లు ఇవ్వు.. కాటన్ పరిశ్రమకు ఊతమిచ్చే విధంగా చేయ్. నేతన్నల ఉసురు తగిలే విధంగా దిక్కుమాలిన రాజకీయాలు చేయడం బంద్ చేయ్. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు.. రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నాడు. రుణమాఫీ 9వ తేదీ అన్నాడు.. ఇప్పుడేమో దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రోజుకో తేదీ అంటున్నాడు అని కేటీఆర్ విమర్శించారు.



## రెండుగా చీలనున్న కాంగ్రెస్ పార్టీ

### రాహుల్, ప్రియాంక వర్గాలు తప్పవన్న ఆచార్య ప్రమోద్

న్యూఢిల్లీ,మే4 (ప్రజా మంటలు):
లోక్‌సభ ఎన్నికల్లో లో రాయబరేలి నియోజకవర్గాన్ని రాహుల్ గాంధీ ఎన్నుకోవడంపై ఆ పార్టీ బహిష్కృత నేత ఆచార్య ప్రమోద్ కృష్ణం సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోని రాహుల్ గాంధీ వర్గం, ప్రియాంక వర్గంగా కాంగ్రెస్ పార్టీ చీలిపోనుందని జోస్యం చెప్పారు. పార్టీలో జరుగుతున్న 'కుట్రలో బాధితురాలు ప్రియాంక అని వ్యాఖ్యానించారు. అమేథీ నియోజకవర్గా?న్ని రాహుల్ గాంధీ విడిచిపెట్టిన తీరుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నైతకస్థైర్యం దిగజారిందని ప్రమోద్ కృష్ణం అన్నారు. ప్రియాంక గాంధీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం ఆమె మద్దతుదారుల్లో ఒక అగ్నిపర్వతంగా రూపుదాల్చి జూన్ 4వ తేదీ తర్వాత బద్ధలవుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి రెండుగా చీలిపోతుందని, ఒకటి రాహుల్ గాంధీ వర్గం, మరొకటి ప్రియాంక గాంధీ వర్గమని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో ఆయన (రాహుల్) పాపులారిటీ పెరుగుతున్నందున రాయబేరేలికి బదులుగా రావల్పిండి నియోజకవర్గాన్ని ఎన్నుకుని ఉండాల్సిందని ఆయన చురకలు వేశారు. ప్రియాంక గాంధీని ఎన్నికల్లో రాహల్ పోటీ చేయనీయడని తాను ఎప్పుడో చెప్పానని, పార్టీలోనూ, కుటుంబంలోనూ ప్రియాంక గాంధీకి వ్యతిరేకంగా భారీ కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఫ్యామిలీ, పార్టీ కుట్రలో ఆమె బాధితురాలిగా మారారని వ్యాఖ్యానించారు.

## బిఆర్ఎస్‌కు నున్న రమణ రాజీనామా

### ఎమ్మెల్సీ ఇస్తామని మోసం చేశారని ఆరోపణ

మహబూబాబాద్,మే4(ప్రజా మంటలు):
ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మాజీ మంత్రులు .సత్యవతి రాథోడ్, రేడ్యా నాయక్ ప్రధాన అనుచరుడు డోర్నకల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పార్టీ నున్న రమణ రాజీనామా చేశారు. తనను ఆర్థిక పరంగా వాడుకుని వదిలేశారని ఆరోపించారు.తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని మాజీ మంత్రుల హరీశ్ రావు, సత్యవతి రాథోడ్ మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పి తన దగ్గర డబ్బులు ఖర్చు పెట్టించారని చెప్పారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కేసీఆర్ ను కోరారు. ఆర్థిక పరంగా నన్ను బాగ నష్టపరిచారని తెలిపారు. ఈ విషయం ఎవరికి చెప్పిన పట్టించుకోవటం లేదని మనోవేదనకు గూరై బీఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేశానని తచెప్పారు. త్వరలో ఏ పార్టీలో చేరేది వెల్లడిస్తానని నున్న రమణ తెలిపారు.

## ఎండలకు ప్రైవేట్ బస్సులో మంటలు

### తృటిలో తప్పిన పెను ప్రమాదం

అన్నమయ్య,మే4(ప్రజా మంటలు):
ఈ ఏడాది ఎండలు దంచికొడుతున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా తెలుగు రాష్టాల్లో చాలా చోట్ల ఎండలు 45డిగ్రీలు దాటిపోతున్నాయి. ఈ ఏడాది 50డిగ్రీలు చేరినా కూడా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఎండ వేడికి తట్టుకోలేక జనం ఇంటి నుండి బయటకు రావటం చాలా వరకు తగ్గించేశారు. అత్యవసరమైతే తప్ప బయట అడుగుపెట్టడం లేదు. తప్పనిసరైన పరిస్థితిలో బయట తిరుగుతున్న వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. మరో పక్క ఎండల దాటికి బస్సులు కూడా ప్రమాదకరంగా మారుతున్నాయి. విపరీతంగా పెరిగిన ఉష్ణోగ్రతల వల్ల బస్సుల్లో షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు చెలరేగుతున్నాయి. అన్నమయ్య జిల్లాలో షార్ట్ సర్క్యూట్ వల్ల బస్సులో ఓ ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించటంతో తృటిలో ప్రమాదం తప్పింది. బస్సుకు సమీపంలో ఉన్న పోలీసులు, స్థానికులు అక్కడికి చేరుకొని మంటలు అదుపు చేయటంతో పెను ప్రమాదం తప్పింది.

## నవజాత శిశువును రోడ్డుపై విసిరేసిన విద్యార్థి

### దొరకబుచ్చుకుని విచారిస్తున్న పోలీసులు

తిరువనంతపురం,మే4(ప్రజా మంటలు):
కేరళలోని కొచ్చిన్‌లో ఓ యువతి తాను జన్మనిచ్చిన శిశువును రోడ్డుపైకి విసిరేసింది. 24 ఏళ్ల ఎంబీఏ విద్యార్థిని అపార్ట్‌మెంట్ బాత్రూమ్‌లో శుక్రవారం ఉదయం శిశువుకు జన్మనిచ్చింది. ఆ విషయం ఆమె తల్లిదండ్రులకు తెలియకూడదని అమెజాన్ పార్సిల్ కవర్‌లో శిశువును చుట్టి అపార్ట్‌మెంట్ బాల్కనీ నుంచి బయటకు విసిరేసింది. ఈ క్రమంలో రోడ్డుపై పడిన శిశువు ప్రాణాలు కోల్పోయింది. కాగా, కొందరు కార్మికులు పార్సిల్ కవర్‌లో ఉన్న శిశువు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పార్శిల్ కవర్‌పై ఉన్న అడ్రస్‌ను బట్టి పోలీసులు నిందితురాలిని గుర్తించారు. ఈ ఘటనపై ఆమెను విచారిస్తున్నారు.

## ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తాం

### చంద్రబాబు లాగా మోసం చేసే వ్యక్తిని కాదు - ఎన్డీఏలో కొనసాగుతే మైనార్టీలపై దొంగప్రేమ

### నెల్లూరు ప్రచారంలో విమర్శలు గుప్పించిన జగన్

నెల్లూరు,మే4 (ప్రజా మంటలు): నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నాడు. ఓ వైపు ఎన్డీఏలో కొనసాగుతూ మరో వైపు మైనార్టీలపై దొంగప్రేమ కురిపిస్తున్నాడని అంటూ చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు సిటీ గాంధీ విగ్రహం సెంటర్‌లో బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మైనార్టీలకు ఎప్పటికీ అండగా ఉంటా.. తాము 4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వెనుకబాటుకు గురైన వారి రిజర్వేషన్లు తొలగించడం కరెక్టేనా?. ఆరునూరైనా ముస్లింలకు రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందే. ముస్లింలకు మత ప్రాతిపదికన 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేదు. వెనుకబాటుతనం ఆధారంగా ఇచ్చిన రిజర్వేషన్లు ఇవి. మళ్లీ ముస్లింల కోసం చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నాడు. చంద్రబాబు ఓ ముదిరిపోయిన తొండ. ఇది కాదా ఊసరవెల్లి రాజకీయం, ముస్లిం రిజర్వేషన్లకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారా?' అంటూ సీఎం జగన్ నిలదీశారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల ఇంటింటి భవిష్యత్తును నిర్ణయిస్తాయని.. మరో 9 రోజుల్లో కురుక్షేత్ర మహా సంగ్రామం జరగబోతుందని సీఎం అన్నారు. బాబు మోసాలకు ఓడించేందుకు మీరంతా సిద్ధమా అంటూ పిలుపునిచ్చారు. లంచాలు, వివక్ష లేకుండా బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్నాం. జగన్ పాలనలో అభివృద్ధి లేదని విష ప్రచారం చేస్తున్నారు.' అని సీఎం జగన్ ధ్వజమెత్తారు. కొత్తగా 17 మెడికల్ కాలేజీలు కడుతున్నాం, ఇది కాదా అభివృద్ధి?. కొత్త 4 పోర్టులు నిర్మిస్తున్నాం, ఫిషింగ్ హార్బర్‌లు నిర్మిస్తున్నాం.. ఇది కాదా అభివృద్ధి?. పిల్లలకు ట్యాబులు ఇస్తారని ఎవరైనా ఊహించారా?. క్వాలిటీ చదువులు అభివృద్ధి కాదా?. ఇంటి వద్దకే పెన్షన్, ఇంటి వద్దకే రేషన్. 14 ఏళ్లలో ఏరోజైనా ఇలాంటి అభివృద్ధి చేశారా?. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం. 6వ తరగతి నుంచి డిజిటల్ బోధన, గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్తూ గ్రామ, వార్డు సచివాలయాలు. రైతులకు అండగా ఆర్బీకే వ్యవస్థను నెలకొల్పాం. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు నెరవేర్చాం' అని సీఎం చెప్పారు. వెలిగొండలో రెండు టన్నెళ్లు పూర్తి చేశాం. ప్రకాశం జిల్లాకు నీళ్లు తరలిస్తాం.

## పూరీ కాంగ్రెస్ అభ్యర్థి సుచరిత పోటీకి దూరం

### ఎన్నికల ఖర్చు బరించలేనంటూ వెల్లడి

భువనేశ్వర్,మే4(ప్రజా మంటలు):
ఒడిశాలోని పూరీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ జర్నలిస్టు సుచరితా మొహంతి ఎన్నికల్లో పోటీ చేయడానికి తన వద్ద డబ్బుల్లేవని, నిధులు సమకూర్చడానికి పార్టీ నిరాకరించిందని తెలియచేస్తూ పార్టీ టికెట్‌ను వాపసు చేశారు. నిధులు సమకూర్చడానికి పార్టీ నిరాకరించడంతో పూరీ లోక్‌సభ నియోజకవర్గంలో తన ప్రచారానికి గట్టి దెబ్బ తగిలిందని శుక్రవారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కు పంపిన మెయిల్‌లో కాంగ్రెస్ మాజీ ఎంపి బ్రజమోహన్ మొహంతి కుమార్తె అయిన సుచరిత తెలిపారు. సొంత వనరులతోనే ఎన్నికల్లో పోటీ చేయాలని ఎఐసిసి ఒడిశా ఇన్‌చార్జ్ అజయ్ కుమార్ నిర్దంద్వంగా తెలిపారని ఆమె ఆరోపించారు. పదేళ్ల క్రితం రాజకీయాలలోకి ప్రవేశించిన తాను జీతం పైన ఆధారపడి పనిచేసిన జర్నలిస్టునని ఆమె తన మెయిల్‌లో తెలిపారు. ప్రగతిశీల రాజకీయాల కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు ప్రచారం నిమిత్తం విరాళాలు అందచేయాలని ప్రజలను కూడా కోరానని, అయితే ఇది సత్ఫలితాలు ఇవ్వలేదని ఆమె చెప్పారు.అప్పటికీ ఎన్నికల ప్రచార ఖర్చును బాగా తగ్గించానని ఆమె చెప్పారు. సొంతంగా నిధులు సమకూర్చడం సాధ్యం కాకపోవడంతో నిధుల కోసం పార్టీ కేంద్ర నాయకత్వంతోసహా సీనియర్ నాయకులందరినీ కలిశానని ఆమె తెలిపారు. పూరీలో గెలిచే అవకాశం ఉన్న తనకు ప్రచారం చేయడానికి నిధులు లేకపోవడమే తీరని లోటని ఆమె పేర్కొన్నారు. పార్టీ నుంచి నిధులు లేకుండా ఎన్నికల ప్రచారం కొనసాగించడం తనకు అసాధ్యమని, ఈ కారణంగా పూరీ లోక్‌సభ నియోజకవర్గ టికెట్‌ను వాపసు చేస్తున్నానని ఆమె తన మెయిల్‌లో ప్రకటించారు. ఏదేమైనా తాను కాంగ్రెస్ కార్యకర్తగానే కొనసాగుతానని, తన నాయకుడు ఎప్పటికీ రాహుల్ గాంధీయేనని సుచరిత స్పష్టం చేశారు. పూరీ లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా, బిజెడి అభ్యర్థిగా ముంబై మాజీ పోలీసు కమిషనర్ అరూప్ పట్నాయక్ పోటీ చేస్తున్నారు.



# పాలమూరు ప్రజలు అరుణను ఆదరించేనా

## తొలి మహిళా ఎంపిగా చరిత్ర సృష్టించేనా

## ఆసక్తిగా మారుతున్న జిల్లా రాజకీయాలు

మహబూబ్‌నగర్,మే4 (ప్రజామంటలు):



ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి డికె అరుణ గెలుపొందితే ..జిల్లా నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించిన తొలి మహిళగా ఘనత సాధిస్తారు. ఇప్పటి వరకు మహిళలు ఎవ్వరు కూడా ఈ జిల్లా నుంచి పార్లమెంట్ గడప తొక్కలేదు. సుధీర్ఘ కాలంగా మహిళా నేతలు బరిలో ఉంటున్నా రెండు స్థానాల్లో ఒక్కసారి కూడా ఓ మహిళను పాలమూరు ప్రజలు లోక్‌సభకు పంపలేదు. మహిళలే ఎక్కువగా ఓటర్లు ఉన్నప్పటికీ మహిళా నాయకురాలిని గెలిపించుకోలేకపోతున్నారు. తాజా ఎంపీ ఎన్నికల్లో ఎదో ఒక స్థానం నుంచి మహిళా ఎంపీగా ఎన్నుకునే కల నెరవేరుస్తారా అన్నదీ ఆసక్తిగా మారింది..!మొదటి నుంచి పాలమూరు పాలిటిక్స్ కాస్తా వేరుగానే ఉంటాయి. దశాబ్దాలుగా జరుగుతున్న ఎన్నికల్లో అనేక రకాల ఈక్వేషన్స్ తో అభ్యర్థులు ఎన్నికల్లో విజయం సాధిస్తూ వస్తున్నారు. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కోరుకున్న ఓటర్లు తాజా పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి తీర్పు ఇస్తారోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సుధీర్ఘ కాలంగా ఎంతో మంది మహిళ నేతలు బరిలో ఉన్న ప్రతిసారీ ఓటమే వరించింది. ఈ సారైన పాలమూరు ఓటర్లు ఆ చరిత్ర తిరగరాస్తారా అనేది ఆసక్తిగా మారింది. దీనికితోడు బిజెపి నుంచి డికె అరుణ గట్టిపోటీని ఇస్తోంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న దృష్ట్యా ఆమెకు జిల్లా ప్రజలతో నేరుగా సంబంధాలు ఉన్నాయి. మహబూబ్ నగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసిన ఏకైక మహిళా డీకే అరుణ. 1996లో తొలిసారి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి ఓటమి పాలయ్యారు. తిరిగి 2019 ఎంపీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రెండోస్థానంలో నిలిచారు. ఇక ఇప్పుడు మూడోసారి ఆమె తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ దఫా కూడా బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచి గట్టి పోటీ ఇస్తున్నారు. ఎలాగైనా సరే ఈసారి పార్లమెంట్ లో అడుగుపెట్టాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి పలువురు మహిళలు పోటీ చేసినప్పటికీ ఎవరికి విజయం వరించలేదు. 1996 నుంచి టీడీపీ అభ్యర్థిగా ఇందిరా పోటీ చేసి ఓటమి చెందారు. 2004లో బీఎస్పీ తరుపున రాణి రత్నమాల పోటీ చేసి గెలవలేదు. ఇక 2019 ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా బంగారు శృతి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ఈ దఫా పోటీ చేయాలని టికెట్ ఆశించినప్పటికీ కమలం అధిష్టానం ఇతరులకు టికెట్ కేటాయించారు. మరోవైపు నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా శిరీష(బర్రెలక్క), మరో ఇద్దరు మహిళలు బరిలో నిలిచారు. గత సంప్రదాయాలకు భిన్నంగా పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు ప్రజలు మార్పు కోరుకుంటారా అనేది ఆసక్తిగా మారింది.

# ప్రశ్నించే గొంతుక కావాలి!

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఉంటుంది..ఒటుకు విలువా ఉంటుంది. అందుకే భారత ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ మరేదేనికి లేదు. ఓటుకు విలువ ఉందికాబట్టే రాజకీయ పార్టీలు, నేతలు మనచుట్టూ తిరుగుతున్నారు. దీనినిబట్టి మన ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మనం వేసే ఓటు దేశాన్ని కాపాడగలదు.. దేశాన్ని బలోపేతం చేయగలదు. మన రాతను మార్చగలదు. కాబట్టి ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్దంగా ఉండాలి. నాకెందుకులే అన్న నిర్లిప్తత నుంచి మనమంతా బయట పడాలి. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయకుండా నిర్లిప్తత పాటించడం, పోలింగ్ కేంద్రాలకు వెళ్లక పోవడం అన్నది నేరంగానే చూడాలి. బాధ్యతారహిత చర్యగా చూడాలి. మనం వేసే ప్రతి ఓటు దేశహితం కోరేదని గుర్తించాలి. అందుకే ఓటును ఆచితూచి, ఆలోచించి అర్హులైన వారికే వేయాలి. మనకెవ్వరూ నచ్చలేదని నిర్లక్ష్యంగా ఉండరాదు. మనకు ఉన్న ఎన్నికల వ్యవస్థ బహుశా ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు. ప్రజాస్వామ్య దేశాల చరిత్రలో ఎన్నికలు ప్రాముఖ్యత గల ఘట్టం. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. అది స్వేచ్ఛ, సమానత్వం, న్యాయాలను సాధించే ఏకైక ప్రభుత్వ రూపం కాబట్టి చాలా విలువైనది. ఇవన్నీ మంచి సమాజానికి చాలా ముఖ్యం. ప్రజలను, ఒక వ్యక్తి నిరంకుశత్వం కంటే కూడా రాజ్యాంగమే పాలిస్తుంది. పౌరులుగా, మానవులుగా మన హోదాను ప్రాథమిక హక్కులు రక్షిస్తాయి. అదే సందర్భంలో రాజకీయా నేతలకు అధికారాన్ని కూడా కట్టబెడతాయి. ఓ మంచి వ్యక్తి చేతిలో ప్రజాస్వామ్యం ఉంటే అది మరింత బలపడుతుంది. లేదంటే ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యం అధికారం కోసం ఎన్నికల్లో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలతో పాటు, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటి వరకు గతంలో పాలించిన పాలకులు మంచిచెడులను విశ్లేషించి మనమంతా ఓటేయాలి. తప్పకుండా ఓటేయాలి. మన పక్కన ఉండేవారిని ఓటేసేలా చేయాలి. 2024 ఎన్నికల షెడ్యూల్ లో ఇప్పటికే రెండు దఫాల ఎన్నికలు ముగిసాయి. కొందరు ఓటు వినియోగించుకోగా, కొందరు ఇంకా వినియోగించుకోవాల్సి ఉంది. ప్రజాస్వామిక మూల స్తంభాలు బలపడాలంటే..మన సమాజంలో మనం బలంగా ఉండాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలని గుర్తించాలి. ప్రజలు ఎవరు ఆదరించారు... ఎవరు నిర్లక్ష్యం చేశారు..ఎవరు చిత్తశుద్ధిగా పనిచేశారన్నదే ప్రాతిపదికగా మనం ఓటును వినియోగించు కోవాలి. ఇప్పుడు మనకు కేవలం ఓటు హక్కు మాత్రమే ఉంది. రాజకీయ ప్రసంగాలతో మోసపోకుండా, ఆచరణల్లో నిజాయితీని ప్రదర్శించిన పార్టీలనే ఎన్నుకునేందుకు మనం ఓటును ఉపయోగించుకుంటే అది ఒకశక్తిగా పనిచేస్తుంది. అందుకే పేదలపేరు చెప్పి అధికారం అనుభవించే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఖజానాను గుల్లచేసేవారిపట్లా అప్రమత్తంగా ఉండాలి. ఇబ్బడిముబ్బడిగా పన్నులు వేస్తూ పోయే పాలకుల పట్లా మనం అప్రమమత్తగా ఉండాలి. మనం వేసే ఓటు మనకూ బాణంలా గుచ్చుకుఓకుండా చూసుకోవాలి. పేదలు పేదలుగానే ఉన్నారు. పేదరికం, పేదల పేర్లు చెప్పి ఇంకెంతకాలం మనం జీవితాలు గడపాలి. పాలకుల నిర్ణయాలకు మనమెందుకు బలికావాలి. వారి విలాసాలకు మనమెందుకు కారణం కావాలి. మనోటుతో మన కంట్లో పొడిచే నాయకులు మనకెందుకో ఆలోచించాలి. చాలామంది భారతీయులు ఇంకా పేదరికం నుండి బయటపడనే లేదు. పాలకలు విధానాల కారణంగానే వీరంతా పేదరికం అనుభవిస్తున్నారు. ఎనభై మూడు కోట్ల మంది భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ చేశామని ప్రధానమంత్రి చెబుతున్నారు. నిజానికి వీరంతా ఇంకా ఎ ందుకు పేదరికంలో మగ్గుతున్నారో ఎందుకు గుర్తించడం లేదు. తినడానికి తిండిని సంపాదించుకోలేని స్థితిలో ఇంకా వారు ఎందుకు ఉన్నారని ఆరా ఎందుకు తీయడం లేదు. ఇంకా దేశంలో పేదరికానికి, అనారోగ్యానికి కారణాలు ఆహారమే. అన్నపూర్ణలాంటి మనదేశంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించింది. పాలకులకు దూరదృష్టి కొరవడింది. పేదలపేరు చెప్పి ఇంకెంతో కాలం మనం రాజకీయాలు నెరపడం మానుకోవాలి. కార్పోరేట్లకు ఊడిగం చేసే విధానాలు పోవాలి. ప్రతి ఒక్కరూ గౌరవంగా బతికేలా, సొంతకాళ్లపై నిలబడేలా, సొంతంగా ఓ ఇల్లు కట్టుకునేలా విధానాలు ఎందుకు రావడం లేదు. ఇవన్నీ మనం వేసుకోవాల్సిన ప్రశ్నలు. పన్నుల హేతుబద్దీకరణ ఉండాలి. పేదలకు పెద్దలకు ఒకే తరహా పన్నులు సరికాదు. జీవించే హక్కు, బతికే హక్కు రాజకీయ నాయకుల భిక్ష కాదని గుర్తించాలి. పన్నులను తమ స్వంత విజయాలను ప్రచారం చేసుకోవడం కోసం కాక ప్రజా సంక్షేమం కోసం వినియోగించాలి. పన్నుల వాటా పేదలకు చెందాలి. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఉన్న సామాజిక ప్రజాస్వామ్యం కోసం మనమంతా నిలబడాలి.మనమంతా ఈ దేశంలో నివసిస్తున్నాం, దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాం, జాతీయ జెండాకు వందనం చేస్తున్నాం. అవే చట్టాలకు లోబడి ఉంటున్నాం. కాబట్టి హక్కులు ఉండాల్సిందే. అడగాల్సిన అవకాశం ఉండాల్సిందే. నేతలను నిలదీసే ధైర్యం కూడా ఉండాల్సిందే. అందుకే మనమంతా నిఖార్సయిన వారినే ఎన్నుకోవాలి. ఐదేళ్ల పాటు అధికారమనే ముసుగులో ఉండేవారిని దూరం పెట్టాలి. అందుకు మనమంతా ఓఓటేయాలి. అది మన కర్తవ్యం కావాలి. ప్రశ్నించే గొంతుకగా మనమే నిలబడాలి.

# బిసి ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ ఎత్తులు

## బిసి నినాదంతో ప్రచారహోరు

## కలసి వస్తున్న కులగణన నినాదం


హైదరాబాద్,మే4 (ప్రజామంటలు):



కాంగ్రెస్ ఎన్నికల దూకుడులో పావులు కదుపుతోంది. పాతకాపులను తిరిగి పార్టీలోకి రప్పించే క్రమంలో ప్రస్తుతం బిఆర్ఎస్,బిజెపిల్లో ఉన్న నేతలను తిరిగి కాంగ్రెస్‌లోకి రప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగాయి. ఇప్పుడు కులగణన డిమాండ్‌తో మరింత పట్టు సాధిస్తోంది. రిజర్వేషన్ల రద్దు, కులగణన కాంగ్రెస్‌కు కలసివచ్చే అంశాలుగా మారాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ ఆకట్టుకుంటోంది. గుజరాత్ పెత్తనం ఏంటనే చర్చను సిఎం రేవంత్ లేవనెత్తడంతో ఇప్పుడు బిజెపిక కొంత మైనస్‌గానే మారిందని చెప్పాలి. లోకల్ బిజెపి లీడర్లు చెప్పిన విషయాలతో బిజెపి నేతలు అమిత్ షా, మోడీలు మాట్లాడి అభాసు పలవుతున్నారు. ఎందుకంటే నాలుగు నెలలకే అప్పుడే విమర్శలు చేయడం ప్రజల్లో కూడా వ్యతిరేకత కనిపిస్తోంది. మరోవైపు అసెంబ్లీలో విజయం సాధించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రధానంగా బిసిల ఓట్లను దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాంతాల నేతలను కాంగ్రెస్‌లోకి రప్పించే యత్నాలు జరుగుతున్నాయి. బిసిలను మచ్చిక చేసుకునే యత్నాల్లో భాగంగా ప్రయత్నాలు జాగ్రత్తగా చేస్తున్నట్లుగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్కొక్కరుగా తిరిగి పార్టీలో చేరుతున్నారు. తెలంగాణలో కూడా మళ్లీ అందరినీ రప్పించి పార్టీని ఎన్నికల యుద్దానికి సిద్దం చేస్తుతున్నారు. మొత్తంగా ఇప్పుడు తాజా పరిణామాలు,, సవాళ్లను పరిశీలిస్తే కాంగ్రెస్ గూటికి ఎందుకు చేరబోతున్నారన్నది స్పష్టంగా తెలుస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలతో భ్రమలు తొలగిపోయిన చాలామంది నేతలు ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరికకు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్న అనేకులు తమ అనుచరలుతో కలసి వస్తున్నారు. బిఆర్ఎస్ లేదా బిజెపి పార్టీలో తనకు విలువ లేకుండా పోయిందని గుర్తించిన వారంతా మెల్లగా బయటకువచ్చేందుకు నిర్ణయించుకుంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఐదేళ్ల పాటు ఉంటే ఏదో ఓ నామినేటెడ్ పదవయినా దొరుకుతుందన్న ధీమాలో ఉన్నారు. ఈ క్రమంలో పార్టీతో అమీతుమీకి సిద్ధమయ్యారు. బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన వెంటనే కాంగ్రెస్‌లో చేరేందుకు అనేకులు ఇప్పటికే రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో అనేకమంది నేతలతో నిరంతరంగా రేవంత్ చర్చిస్తున్నారు. ఇమరోవైపు పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్దీ అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ముందుకెళ్తున్నాయి. సినిమా, వ్యాపార రంగాలతో పలువురు ముఖ్యులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు.

# ఆశనే మనిషిని ముందుకు నడిపిస్తుంది!

తిరుమల,మే5 (ప్రజామంటలు):



రేపటి రోజున సంతోషం పొంచి ఉందన్న ఆశతో జీవించాలి. అదే జీవన రహస్యం. అర్థరాత్రి వేళ... భయానకంగా ఉరుముతూ మెరుస్తూ ఉంది. వాతావరణం. గాలీ, వాన! అప్పుడప్పుడూ మెరిసే వెలుగులో మాత్రమే పరిసరాలు కనిపిస్తున్నాయి. ఎక్కడో పిడుగు పడింది. క్షేమంగా క్షణం గడిస్తే చాలు, అన్నట్లుంది వాతావరణం.బిక్కుబిక్కుమంటూ ఓ పాకలో తల దాచుకున్నాడో ఒంటరి యాత్రికుడు. అయినా అతడి మస్తిష్కం వట్టిపోలేదు. ఆశాకిరణాలతో ప్రకాశమానంగా ఉంది. ఎందుకంటే ప్రస్తుత వాతావరణం భీతిగొల్పుతున్నప్పటికీ... అది శాశ్వతం కాదు! కాసేపట్లో గాలివాన వెలుస్తుంది. ఇంకా కొన్ని ఘడియల్లో అలముకున్న కారుచీకటి సైతం వీడిపోతుంది. భానూదయం అవుతుంది. ప్రపంచం తేటపడుతుంది. దైనందిన వ్యాపకాలు ఊపందుకుంటాయి. అదే ప్రపంచ, జీవిత పోకడ! అదే ఆ యాత్రికుడికి తెలిసిన జీవన రహస్యం! అందుకే భవిష్యత్‌పై ఆశతో ఏకాగ్రతతో ఏదైనా పనిచేయాలి. ముందుగా దానిపై ఇష్టం పెంచుకోవాలి. దృఢమైన సంకల్పంతో మనిషి ఎప్పుడైతే సర్వశక్తుల్ని ఒక పనిమీద కేంద్రీకరిస్తాడో దాన్ని అప్పుడే అతడు విజయవంతంగా పూర్తి చేయగలుగుతాడు. ఏకాగ్రతకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. భక్తుడు ఎప్పుడైతే భగవంతుడి పట్ల ప్రేమను పెంచుకుంటాడో అప్పుడు అతడి మనసు భగవంతుడి గురించి ఆలోచించడం ప్రారంభిస్తుంది. ఎందుకంటే, మనం దేన్ని ప్రేమిస్తామో సహజంగా దానిమీదే మనసును ఏకాగ్రం చేస్తాం. మనసు దేనిపై ఏకాగ్రమవుతుందో దాని లక్షణాలే పుణికిపుచ్చుకొంటాం. భగవంతుడిపై మనసును ఏకాగ్రం చేసినప్పుడు భగవంతుడి లక్షణాలే జీర్ణించుకుంటాం. భగవద్గీత వాటినే దైవీ సంపద అని పేర్కొంది.

# స్వయంకృషితో ప్రధాన న్యాయమూర్తి అయిన లీలా సేథ్

## మే 5..లీలా సేథ్ వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494



అఖండ భారతావనిలో సహస్రాబ్దుల కాల గమనంలో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు గురవుతూ వచ్చింది. భర్తను ఎన్నుకొనే హక్కుని మహిళలు కలిగి ఉండేవారని ఋగ్వేద శ్లోకాలు తెలుపుతున్నాయి. పతంజలి, కాత్యాయనుడు వంటి వారి రచనల ప్రకారం, వేదకాలపు ఆరంభంలో మహిళలు చదువుకోనే వారని తెలుస్తోంది.

క్రమానుగతంగా, మధ్యయుగ సమాజంలో మహిళల స్థాయి దిగజారింది. కొన్ని వర్గాలలో సతీ సహగమనం, బాల్య వివాహాలు, వితంతు పునర్వివాహాల నిషేధం వంటివి భారతదేశం.లోని కొన్ని వర్గాల సామాజిక జీవనంలో భాగమయ్యాయి.

ఆధునిక భారతంలో రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు పులే మొదలైన సంఘసంస్కర్తలు మహిళా అభ్యున్నతికి పోరాడారు. సతీసహగమనం, జౌహర్, దేవదాసివంటి ఆచారాలు సంఘ సంస్కర్తల కృషి వల్ల నిషేధించ బడ్డాయి.

భికాజి కామా, డా. అనీ బిసెంట్, ప్రీతిలత వద్దేదార్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమ్రిత్ కౌర్, అరుణ అసఫ్ ఆలీ, సుచేత కృపలానీ, కస్తుర్బా గాంధీ. ముత్తులక్ష్మీ రెడ్డి, దుర్గాబాయి దేశ్ముఖ్ మొదలైన మహిళలు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారు.

స్వాతంత్ర్య పోరాటం నుండి అనేక సామాజిక సంస్కర్తలతో , సమాన హక్కులు మరియు మహిళా సాధికారతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది.

ఇక ఆధునిక భారత దేశంలో, స్త్రీలు ముందడుగు వేసి ఉన్నత పదవులు నిర్వహించారు. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం మహిళలు ముఖ్య పదవులను అలంకరించారు.

దేశ ప్రథమ పౌరురాలుగా, ప్రధానిగా, గవర్నరుగా సీఎం లుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా, న్యాయ మూర్తులుగా, వివిధ పదవులలో మహిళలు రాణించే అవకాశం వచ్చింది. వస్తున్నది.

అలాంటి ఉన్నత పదవులు అలంకరించిన వారిలో సమర్థతతో పైకి వచ్చిన మహిళ లీలా సేథ్.....

లీలా సేథ్ (20 అక్టోబరు 1930 %-% 5 మే 2017) ఢిల్లీ హైకోర్టు కు మొదటి మహిళా న్యాయమూర్తి. 1991 ఆగస్టు 5న రాష్ట్ర హైకోర్టుకు మొదటి ప్రధాన న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టారు.

లీలా సేథ్ లక్నోలో 1930లో జన్మించారు. అస్సాం రైల్ లింక్ ప్రాజెక్టులో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆమె వివాహం ప్రేమ్‌నాథ్ సేథ్తో జరిగిన క్రమంలో భర్తతో లండన్ వెళ్ళారు. 1958లో లండన్ బార్ పరీక్షల్లో టాప్‌గా నిలిచిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. ఆ పరీక్షకు కొన్ని రోజుల ముందే మగబిడ్డకు జన్మనిచ్చారు. దాంతో బిడ్డను ఎత్తుకుని ఉన్న లీలా సేథ్ ఫోటోను 'మదర్-ఇన్-లా' అనే క్యాప్షన్‌తో లండన్ పత్రిక ప్రచురించడం జరిగింది. అదే ఏడాది ఐఎఎస్ అధికారిగా ఎంపికయ్యారు. కాని ఆమెకు న్యాయవాది వృత్తిపట్ల అభిమానంతో ఆ వృత్తిని చేపట్టారు. 1959వ సంవత్సరంలో కొల్‌కతా హైకోర్టులో న్యాయవాదిగా, తర్వాత సుప్రీంకోర్టులో పేరు నమోదు చేసుకున్నారు. పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా తొలుత ప్రాక్టీస్ చేసి, పదేళ్లు ఉన్నారు. తర్వాత. కోల్ కతా లో కొంత కాలం ఉన్నాక ఢిల్లీ వెళ్లి అక్కడ ఐదేళ్లు ముఖ్యమైన పలు విభాగాల్లో పనిచేశారు. తరువాత ఢిల్లీ హైకోర్టుకు 1978లో తొలి మహిళా న్యాయమూర్తిగా నియమితులయ్యారు. హైకోర్టుల్లో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా గుర్తింపు దక్కించు కున్నారు. ఆగస్టు 5, 1991న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఏడాది తర్వాత పదవీ విరమణ చేశారు. తరువాత కూడా 'లా కమిషన్ ఆఫ్ ఇండియా'లో 2000 సంవత్సరం వరకూ పనిచేశారు. అప్పుడే హిందూ వారసత్వ చట్టంలో కొన్ని సవరణలు చేశారు. అందులో భాగంగా ఉమ్మడి కుటుంబ ఆస్తిలో కూతుళ్లకు కూడా సమానహక్కు ఉంటుందని తీసుకొచ్చిన సవరణలో ఆమె పాత్ర గణనీయ మైనది.

డిసెంబర్ 2012లో జరిగిన నిర్భయ ఘటన తరువాత నాటి కేంద్ర యుపిఎ ప్రభుత్వం జస్టిస్ జె ఎస్ వర్మతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. అందులో లీలాసేథ్ కూడా సభ్యురాలు. కమిటీ ఏర్పడిన నెలరోజులకే అంటే జనవరి 23, 2013న ఈ కమిటీ తమ నివేదికను ప్రభుత్వానికి అందించింది.


# ఓ మంచి నినాదమే ..ఆయుధం

## స్లోగన్స్‌తో ప్రజల్లో ఆలోచనల్లో మార్పు

## మళ్లీ బాబు రావాలంటూ ..గ్రామాల్లో చర్చ

విజయవాడ,మే4 (ప్రజామంటలు):





రాజకీయాల్లో బలమైన స్లోగన్స్..బాగా దూసుకుపోతాయి. ఒక్కోసారి అవే విజయానికి హేతువుగా మారుతాయి. గతంలో జాబు కావాలంటే..బాబు రావాలన్న నినాదం పాపులర్ అయ్యింది. తరవాత రావాలి జగన్..కావాలి జగన్ అన్న నినాదం కూడా పాపులర్ అయ్యింది. ఇందిరాగాంధీ సమయంలో గరీబీ హఠావో నినాదం బాగా పనిచేసింది. ఒక్క స్లోగన్ బలంగా ప్రజల్లోకి వెళ్తే అది రాజకీయ పార్టీకి టర్నింగ్ పాయింట్ అవుతుంది. తెలంగాణలో కెసిఆర్ ఇలాగే లబంది పొందారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్ కూడా ఇలాంటి ప్రయత్నంతో విజయం సాధించారు. ఆయన కోసం పాడిన పాట ఇప్పటికీ పాపులర్‌గా పార్లమెంట్ ఎన్నికల్లోనే మార్మోగుతోంది. ఆ స్లోగన్ అందర్నీ కనెక్ట్ అయ్యేలా ఉండాలి. ఈ విషయంలో ఈ సారి తెలుగుదేశం పార్టీ గ్రౌండ్ లెవల్‌లో ' బాబును మళ్లీ రప్పిద్దాం ' అనే స్లోగన్ ను హైలెట్ చేసింది. సోషల్ మీడియాలో.. మీడియాలో చేసే ప్రచారానికి ఈ స్లోగన్ ను పెద్దగా హైలెట్ చేయలేదు. కానీ క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య, కేడర్ తో చర్చకు పెట్టింది. చంద్రబాబును మళ్లీ ఈ రాష్ట్రానికి సీఎంను చేయాలి.. ఎందుకు చేయాలి అన్న అంశాలపై చర్చకు పెట్టారు. మెల్లగా ప్రారంభమైన ఈ అంశం.. అన్ని గ్రామాలు, పట్టణాలు, రచ్చబండలు, టీ దుకాణాల వల్ల ప్రతి ఒక్కరూ చర్చించుకునేలా చేయగలిగారు. ఇదే అంశం ఇప్పుడు గేమ్ ఛేంజర్ గా మారిందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్ రెడ్డి పూర్తిగా సంక్షేమంపైనే దృష్టి కేంద్రీకరించారు. సంక్షేమం అంటే లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం. ఈ పథకాలు ప్రాధాన్యత ఇవ్వడం అర్హతల పేరుతో చాలా మందికి పథకాలు అందకపోవడం మైనస్ అయింది. అదే సమయంలో చిన్న చిన్న అభివృద్ధి పనులు చేయకపోవడంపై ప్రజల్లో విస్తృత చర్చ జరిగింది. ఈ అంశాన్ని హైలెట్ చేసుకున్న టీడీపీ నేతలు .. చంద్రబాబు ట్రాక్ రికార్డును బట్టి అదే విషయాల్లో ప్రజల అసంతృప్తిని.. పాజిటివ్ గా టీడీపీ వైపు మళ్లించుకునేందుకు ప్రయత్నించారు. చంద్రబాబు హయాంలో సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చారు. అవి ఇప్పుడు బాబును మళ్లీ రప్పిద్దాం అనే నినాదానికి బలం ఇస్తున్నాయని భావిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఉన్న ఐదేళ్లలో ఏపీలో పెద్ద ఎత్తన రోడ్ల నిర్మాణాలు జరిగాయి. ఊరూరా సిమెంట్ రోడ్లు వేశారు. అలా రోడ్లు వేసినందునకే.. టీడీపీ నేతలు కమిషన్లు తీసుకున్నారని వైసీపీ నేతలు చేసిన ప్రచారాన్ని ప్రజలు నమ్మారని అందుకే ఓడించారని ఓ సందర్భంలో టీడీపీ కీలక నేత చింతమనేని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో నిజం ఉందో లేదో కానీ.. రోడ్లు, ఇతర ప్రాజెక్టుల పనులు మాత్రం శరవేగంగా సాగాయి. అమరావతి నిర్మాణం రేయింబవళ్లు జరిగేది. ఇలా మౌలిక సదుపాయలు, ప్రాజెక్టుల, టిడ్కో ఇళ్లు వంటి నిర్మాణాలతో ఎప్పుడూ ఏదో ఓ పని జరుగుతూ ఏపీలో హడావుడి ఉండేది. కానీ ఐదేళ్లలో వీటికి కేటాయించిన నిధులన్నీ సంక్షేమానికి మళ్లించడంతో ప్రజలకు ఆ లోటు కనిపించింది. మళ్లీ చంద్రబాబు సీఎం అయితేనే రోడ్లు.. ఇతర పనులు ముందుకు సాగుతాయని ప్రజల్లో చర్చ పెట్టారు. మెల్లగా ఇది అందిర మధ్య హాట్ టాపిక్ అయింది. బాబును మళ్లీ రప్పిద్దామంటూ చర్చలు జోరుగా సాగడానికి కారణం అయింది.తెలుగుదేశం హయాంలో అనేక పరిశ్రమలు వచ్చాయి. సాఫ్ట్ వేర్ రంగంలో విజయవాడలో హెచ్‌సీఎల్ అనంతపురంలో కియా ..విశాఖలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటివి వచ్చాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా వరకూ వెనక్కి పోయాయి. ఉత్పత్తి ప్రారంభించిన కంపెనీలు మాత్రం కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వం కొనసాగించిన ఒరవడి కొనసాగించడంలో విఫలం కావడం సీఎం జగన్ పెట్టుబడుల ఆకర్షణకు పెద్దగా ప్రయత్నించక పోవడం ఇబ్బందికరంగా మారింది. పెద్దగా ఉపాధి లభించని సంప్రదాయేతర ఇంధన విద్యుత్ సంస్థలకు వేల ఎకరాలు కేటాయించడం మినహా పెద్దగా ఉపాది అవకాశాలు రాలేదన్న అభిప్రాయం ఉంది. తమ పిల్లలకు ఉద్యోగావకాశాలు. ఏపీలోనే రావాలంటే.. బాబును మళ్లి రప్పిద్దామంటూ.. జరుగుతున్న చర్చలు టీడీపీ వ్యూహాన్ని బలపరిచాయని అనుకోవచ్చు.

# మంత్రిపై బిజెపి నాయకుల ఆరోపణలను ఖండిస్తున్నాం

- ●కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల గెలుపు కొరకు విస్తృత ప్రచారం
- ●2 లక్షల మెజారిటీతో గెలవబోతున్నారు
- ●మంత్రి పొన్నంపై చేసిన ఆరోపణలను రాణి రుద్రమ వెనక్కి తీసుకోవాలి
- ●కాంగ్రెస్ సీనియర్ నాయకులు నున్నావత్ భాస్కర్ నాయక్



**భీమదేవరపల్లి మే 05 (ప్రజామంటలు):**
తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి నాయకురాలు రాణి రుద్రమ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ నాయక్ డిమాండ్ చేసారు.

**వెలిచాల గెలుపు కోసం మండలంలో విస్తృత ప్రచారం:**
శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి, గట్ల నర్సింగాపూర్, బొల్లోనిపల్లి, ముస్తఫాపూర్, గొల్లపల్లి, ముత్తారం తదితర గ్రామాల్లో కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిక ప్యాకెట్లు అందజేసారు.

**మంత్రి పొన్నంపై రాణి రుద్రమ వ్యాఖ్యలు సమంజసం కాదు:**
అనంతరం ములుకనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాణి రుద్రమ కూడా తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఆమె పట్ల తమ గౌరవం ఉందని, కాగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మంత్రిపై ఆమె చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు. మంత్రి కాకముందు సాధారణ వ్యక్తి అని పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడుతున్న రాణి రుద్రమ, ఆయన తెలంగాణ ఉద్యమ కాలంలో పార్లమెంట్ సభ్యునిగా ఉన్నాడని తెలంగాణ ఉద్యమంలో ఉన్నారని మరిచిపోవద్దన్నారు.

**టికెట్ అమ్ముకున్నాడని బురద జల్లడం సరికాదు:**
టికెట్ అమ్ముకున్నాడని ఆరోపించడం మంచిది కాదని టికెట్ ఎవరికీ ఇయ్యాలన్నది ఏఐసీసీ పరిధిలోని అంశమని హైకమాండ్ నిర్ణయిస్తుందని టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని ఏడు నియోజకవర్గాల్లో తిరిగి గెలిపించాల్సిన బాధ్యత మంత్రిగా ఆయనపై ఉందని అన్నారు. కాలు కాలిన పిల్లిలాగా తిరుగుతున్నాడని అనడం మంచి పద్ధతి కాదని, మొన్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన రాణి రుద్రమకు డిపాజిట్ కూడా రాలేదని అలాంటి మీరు మంత్రిని విమర్శించే స్థాయి లేదని అన్నారు.
పొన్నం ప్రభాకర్ బీసీ బిడ్డ అని తనను ఈ రకంగా వ్యాఖ్యానించడం మంచిది కాదని మంత్రిపై చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.
బండి సంజయ్ గ్రానైట్ ఫ్యాక్టరీల నుండి కోట్లు దండుకున్నది నిజం కాదా?
గత ఐదు సంవత్సరాల్లో కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఏం అభివృద్ధి చేశాడో చెప్పాలని, తాము అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.
గత ఎన్నికల్లో తన భార్య పుస్తెలతాడు అమ్మి నామినేషన్ వేసానని చెప్పిన వ్యక్తి నేడు వందల వేల కోట్లు ఎక్కడినుండి సంపాదించాడని ప్రశ్నించారు. గ్రానైట్ ఫ్యాక్టరీ దగ్గర వందల కోట్లు వసూలు చేసింది తను కాదా అని ఈ సందర్భంగా విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు గ్రానైట్ ఫ్యాక్టరీలు లేవని గ్రానైట్ ఫ్యాక్టరీలతో తనకి ఏ రకమైన సంబంధాలు లేవని అన్నారు.

**బిజెపి దేవుడు పేరుతో రాజకీయం:**
గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి ఎంపీగా ఉన్నారు చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగాలి గాని దేవుడు పేరుతో ఓట్లు అడగడం ఏంటన్నారు. సాధారణ ప్రజలకు బడి, హాస్పిటల్స్ కావాలని, దేవుడంటే అందరికీ భక్తే అని మేము కూడా హిందువులమే దేవుని పూజిస్తామని అన్నారు.

**కల్వకుంట్ల కుటుంబం అభివృద్ధి:**
గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుంట్ల కుటుంబం అభివృద్ధి చెందారని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో గత కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి కనబడుతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్తగా ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. ఏ ఊర్లోకి వెళ్లిన నాటి ఇందిరమ్మ ఇల్లే దర్శనమిస్తున్నాయని, కెసిఆర్ కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కనబడడం లేదన్నారు. అభివృద్ధి అంతా కాంగ్రెస్ ప్రభుత్వం నుండి జరుగుతుందని, కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు రెండు లక్షల మెజారిటీతో గెలువబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. సాయంత్రం స్థానికంగా జరిగే సంతలో ప్రచార కార్యక్రమం నిర్వహించి ఓట్లు అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, నాయకులు గజ్జెల రమేష్, అంబాల రాజ్ కుమార్, నాగరాజు, పూర్ణచందర్, జక్కుల అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి

**బీజేపీ గెలుపు కోసం సైనికుడిలా పని చేయాలి**
**బీజేపీ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి వినోబ్ సెల్వం**



గొల్లపెల్లి మే 04 (ప్రజామంటలు):
తప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో ఆచరణకు సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కాలని చూస్తోందని వాటిని తిప్పికొట్టడానికి ప్రతి బీజేపీ కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వినోబ్ బి సెల్వం పిలుపునిచ్చారు గొల్లపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ అనే మూల సిద్ధాంతంతో ఆవిర్భవించిన పార్టీ బీజేపీ అని అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నాయకులందరు బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుం దని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వ్యతిరేకం అని రిజర్వేషన్లు రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తుందని తెలంగాణా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలం అయినందునే ప్రజల దృష్టి మరల్చడానికే తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటుందని ఎద్దేవా చేశారు. 60 ఏళ్ళు కాంగ్రెస్ అధికారంలో ఉండి దేశంలోని మారుమూల గ్రామాలకు కనీస సౌకర్యాలు కల్పించలేదని మోడీ ప్రధానమంత్రి అయ్యాకనే దేశంలోని పద్దెనిమిది వేల గ్రామాలకు కనీస సౌకర్యాలు అయిన రోడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించారని అన్నారు. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకమని భారత సర్వోన్నత న్యాయస్థానం తెలియజేసిందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పంచుతామని కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి ప్రచారం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తోందని అన్నారు. బీజేపీ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సముచితమైన స్థానం కల్పించిందని మోడీ క్యాబినెట్లో ఎనిమిది మంది ఎస్టీలకు పన్నెండు మంది ఎస్సీలకు చోటు కల్పించిన విషయం గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ ఉన్న ప్రతిసారి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీదే అన్నారు. మొన్నటివరకు కూడా ఏ రాజకీయ కూడా దళితుణ్ణి వివిధ పార్టీలకు జాతీయ అధ్యక్షున్ని చేయకముందే బీజేపీ బంగారు లక్ష్మణ్ ను జాతీయ అధ్యక్షున్ని చేసిన విషయం కాంగ్రెస్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బీజేపీ ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్, ప్రబారి కోమల్ల ఆంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్య ప్రకాష్, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బండారి లక్ష్మణ్, సీనియర్ నాయకులు కొమ్ము రాంబాబు, మంచే రాజేష్, బతికపల్లి ఎంపీటీసీ చింతకింది అనసూర్య, వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ మతం పేరుతో మోసం చేస్తూనే ఉంది

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు**



జమ్మికుంట మే 04 (ప్రజామంటలు):
మతతత్వ పార్టీ అయిన బిజెపి పార్టీ మరియు మోసపూరిత బిఆర్ఎస్ అలియాస్ టిఆర్ఎస్ పార్టీనీ నమ్మే పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎవరు లేరని "హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు" పేర్కొన్నారు. పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశంలో రాజు మాట్లాడుతూ....మతం పేరుతో గత పది సంవత్సరాలుగా యావత్ భారత దేశాన్ని బిజెపి పార్టీ మోసం చేస్తూనే ఉంది అన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన విధి విధానాలతో రాష్ట్రాన్ని మరియు రాష్ట్ర భవిష్యత్తును మరో 10 సంవత్సరాల కాలం వెనుకకు తీసుకుని వెళ్లింది అని రాజు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత తెలంగాణా రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి దలితుడే అని, ఇంటికొక ఉద్యోగం, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని గత 10 యేండ్లుగా రాష్ట్ర ప్రజలను మోసం చేసుకుంటూ కెసిఆర్ కుటుంబం మొత్తం రాజయోగం అనుభవించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వల్ల ఒక్క కెసిఆర్ కుటుంబం తప్ప ఎవరి తల రాతలు మారలేదన్నారు. ఇంతటి నిరుద్యోగతకు కెసిఆర్ నియంతృత్వ పోకటే కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్డి శ్రీనివాస్ గణేష్, ఆది నారాయణ కుమార్ లు పాల్గొన్నారు.



# నిజామాబాద్ ఎం.పి. గా అరవింద్ ని గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన డా. బోగ శ్రావణి

జగిత్యాల మే 04 (ప్రజామంటలు):
భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కి మద్దతుగా జగిత్యాల రూరల్ మండల్ పోరండ్ల గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని గెలిపించాల్సిందిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి అభ్యర్థించినారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగన్న, జిల్లా కోశాధికారి సుంకేట దశరధి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్, వంగ మధుకర్ రెడ్డి, శేఖర్, మహేం దర్, మధు, చింటూ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలి ఎండి ఫకీర్ మహమ్మద్ మరణం




ఎల్కతుర్తి మే 04 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం గ్రామీణ ఉపాధి హామీ పనికి పోయి మరణించిన ఎండి ఫకీర్ మహ్మద్ కుటుంబాన్ని వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్రి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రాజ్ కుమార్ గార్లు చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పనుల దగ్గర సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్న అని ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని వారన్నారు వడదెబ్బతో చనిపోయిన ఎండి ఫకీర్ మహమ్మద్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని బి కే యు జిల్లా సమితి పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు జరగకుండా ప్రభుత్వ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కనీస సౌకర్యాలైన మెడికల్ కిట్టు మంచినీటి సౌకర్యము, టెంటు ఇవి తప్పకుండా ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా సమితి పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం అని జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే లక్ష్మణ్ అన్నారు.

# ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాతో అమ్మాయిని వేధించిన వ్యక్తి పై కేసు నమోదు

**జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి**



**జమ్మికుంట మే 04 (ప్రజామంటలు):**
ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాని క్రియేట్ చేసి అసభ్యకరంగా ఓ అమ్మాయి గురించి చాట్ చేసిన వ్యక్తి పై కేసు నమోదు అయిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చున్నదాని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు..జమ్మికుంట సి ఐ రవి చెప్పిన కథనం ప్రకారం జమ్మికుంట పట్టణానికి చేసిందిన అమ్మాయితో తన ఇంటర్ బ్యాచ్ మెంట్ అయిన హన్మకొండ కు చెందిన సుమంత్ ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ను క్రియేట్ చేసి అమ్మాయి అవమాన పడేలా అసభ్యకరంగా అమ్మాయి వల్ల అన్నకు ఇన్‌స్టాగ్రామ్ లో మెసేజ్ చేస్తూ వేధిస్తున్నాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుమంత్ పై కేసు నమోదు చేశామని అన్నారు.. సోషల్ మీడియా వివిధ యాప్లలో తమ సొంత సమాచారం తోనే ఖాతాలు క్రియేట్ చేసుకోవాలని ఫేక్ ఖాతాలు క్రియేట్ చేసి ఇతరుల హక్కులను భంగం కలిగించే విధంగా మెసేజ్ లు పంపినా, ఎవరైనా మహిళలను అసభ్యంగా వేధించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం

**ఉపాది హమి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేసిన ఉపసర్పంచ్**



వేలేర్ మే 04 (ప్రజామంటలు):
వేలేరు మండలం లోని గ్రామంలో కాంగ్రేస్ పార్టీ యువజన నాయకులు కార్యకర్తలు వరంగల్ పార్లమెంట్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం సి.పి.ఐ. నాయకులను కలుపుకొని ఉపాది హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించి 6 ఆరు గ్యారెంటీల గురించి మరియు 5 న్యాయ గ్యారెంటీలను ప్రజలకు తెలియజేయడం నిర్వహించారు.
బ్యాలెట్ లో నంబర్ 2 కడియం కావ్య చేతి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలి అని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి వార్డు మెంబర్ బైరి అనిల్, సిపిఐ ప్రధాన కార్యదర్శి గడ్డమీది శంకర్, యూత్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, ప్రదాన కార్యదర్శి జెట్టి అరవింద్, గంగుల రణధీర్ రెడ్డి, మైనారిటీ సెల్ ఆరిఫ్, మూడపు రాజు, కృపాసాగర్, అజయ్, శివ౹పసాద్, రంజిత్, కరుణాకర్, సొంపెల్లి ప్రశాంత్ అత్తెన అఖిల్, అజ్జుమియా, శకిల్, బొల్లం రాజు, రఫీ, తదితర యువజన నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

**- టెన్త్ సర్టిఫికెట్ చాలా కీలకం - కష్టపడితే 100 శాతం పాస్ అవుతారు**

**- అందరూ పాస్ అవడమే నా కల - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

హుజురాబాద్ మే 04 (ప్రజామంటలు):
హుజురాబాద్ లో ఫెయిల్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరైనారు. ఈ సందర్భంగా టెన్త్ లో ఫెయిల్ అయ్యామని చదవడం మానేస్తే అక్కడ ఆగిపోతారు. కష్టపడి చదివితే ముందుకెళ్తారు. కచ్చితంగా 100 శాతం పాస్ అవుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. జీవితంలో టెన్త్ సర్టిఫికేట్ కీలక డాక్యుమెంట్ అని పేర్కొన్నారు. ప్రతి దానికి ఆ సర్టిఫికెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లోని మైనార్టీ స్కూల్లో శనివారం 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న ఉద్యోగానికైనా 10వ తరగతి సర్టిఫికెట్ చాలా ముఖ్యమని తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. నిరాశ చెందకుండా చదవడం, రాయడం తరుచూ నిర్వహించాలని, తద్వారా పదిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. అందరూ విద్యార్థులు పాస్ అవడమే తన డ్రీమ్ అని స్పష్టం చేశారు. 4, 5 సంవత్సరాలు చదువు మానేసిన పిల్లలు 95 మందిలో 72 మంది పాస్ అవ్వడం చాలా సంతోషం కలిగిందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని, ఇతరులతో పోల్చుతూ అవమానించవద్దని సూచించారు. ధైర్యంగా ఉండండి.. మంచిగా చదవండి.. పాస్ కాండి.. మీ వెంట హెచ్ఎంలు, అధికారులం అందరం ఉంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి, ఆర్డీవో రమేష్ బాబు, తహసీల్దార్ విజయ్ కుమార్, ఏఎంఓ అశోక్ రెడ్డి, ఎంఈఓలు కే.వీ. నరసింహారెడ్డి, వి. శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన చల్లూరు విశ్వబ్రాహ్మణులు



జమ్మికుంట మే 04 (ప్రజామంటలు):
వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన 20 విశ్వబ్రాహ్మణ కుటుంబాలు, హుజురాబాద్ విశ్వకర్మ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఉదారపు నరసింహ చారి ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ గారి నివాస గృహంలో కాంగ్రెస్ కండువా కప్పి సదరంగా పార్టీలోకి మహిళల కార్యకర్తలను ఆహ్వానించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, అలాగే విశ్వబ్రాహ్మణుల సమస్యలను తీర్చే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ ఉందని, నిరుపేదలను గుర్తించి వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను, అందించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పుడు ముందుంటారని, నిరుపేదలు ఎప్పుడు అధైర్యపడవద్దని, మీకు ఎల్లప్పుడు ఎలాంటి ఆపద వచ్చిన, మీకు అండగా కాంగ్రెస్ పార్టీ,మేము ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్ కుమార్, అతిథి దెవలపర్స్ అధినేత కోమ్మిడి రాకేష్ రెడ్డి, చల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు కుమారస్వామి, మధుసూదన్, చల్లూరు విశ్వకర్మ విలేజ్ ప్రెసిడెంట్ పరిపూర్ణ చారి, రామ్మూర్తి, శ్రీనివాస్, సదానందం, సాయి కృష్ణ, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వడదెబ్బతో ధర్మపురి ఎం.ఈ.ఓ. భూమయ్య మృతి

**పార్థివ దేహానికి నివాళులు అర్పించిన విప్ అడ్లూరి, ఎమ్మెల్యే సత్యం**

జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 04 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా ధర్మపురి మండల ఇంచార్జి విద్యాధికారి బత్తుల భూమయ్య శనివారం తెల్లవారుజామున ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బతో గుండె పోటుకు గురై, మరణించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరీ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సత్యం వారి స్వగ్రామమైన చొప్పదండి లో భూమయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన అంబాల ప్రభాకర్

జమ్మికుంట మే 04 (ప్రజామంటలు):
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పల్లకొండ మైసయ్య గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబం ఆర్థిక సంక్షోభంలో పడటంతో తమ కుమారుడు పల్లకొంద సదయ్య బ్రతుకు తెరువు కోసం వలస వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. ఆదివారం కీర్తిశేషులు మైసయ్య సంవత్సరికం కోసం వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ ప్రభు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ.... కీర్తిశేషులు మైసయ్య మడిపల్లి గ్రామంలోని అన్ని కులాల, అన్ని మతాల ప్రజలతో ఉండేవారాని ఆయన మరణించడం బాధాకరమని అన్నారు. ఆయన మరణించిన సమయంలో తమకు తెలియకపోవడం చేత వారి కుటుంబానికి అండగా నిలవలేకపోయానని తెలిపారు. సమాజంలో ఇలాంటి నిరుపేద బిడ్డలను ఆపదలో ఉన్నప్పుడు ఆడుకుంటూ మానవత్వం చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగారం మహేష్, మాడపాటి సురేష్, లోకిని శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## నీటి సరఫరా పనితీరు పరిశీలించిన డిపిఓ లక్ష్మీ రమాకాంత్

**తండావాసులతో డిపిఓ మాటామంతి**

భీమదేవరపల్లి మే 04 (ప్రజామంటలు):
వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త పడాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ అన్నారు. శనివారం ముల్కనూర్ నరహరి తండాలో నీటి సరఫరా గురించి తండా వాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంపోస్టు తయారీ కోసం తడి చెత్త, పొడి చెత్త షెడ్డులను సందర్శించారు. అదేవిధంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించి, రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జే. పూర్ణచందర్ ఉన్నారు.

## జగిత్యాలలో 6 గురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా



జగిత్యాల మే 04 (ప్రజామంటలు):
జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ కౌన్సిలర్ల ప్రెస్ మీట్ లో 6 గురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి బి.ఆర్.ఎస్. కౌన్సిలర్లు.... రేణుక (7 వార్డు), పద్మ (17వ వార్డ్), భారతి (10 వ వార్డ్), రజని (33 వ వార్డ్ ), లావణ్య (38వ వార్డ్ ), గంగసాగర్ (21 వ వార్డ్) రాజీనామా చేసినట్లు వారు తెలిపారు. కేసీఆర్ రోడ్ షోకు ముందే బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చినట్లు ప్రజలు భావిస్తున్నారు.

## జిల్లాలో మొదలైన పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్

హన్మకొండ మే 04 (ప్రజామంటలు):
వరంగల్ జిల్లాలో నేడు హోమ్ ఓటింగ్ ద్వారా 121 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వరంగల్ డీఈఓ, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఎల్బీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ సెంటర్ లో శుక్రవారం 25 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.




## కారు గుర్తుకే ఓటేయాలని గడపగడపకు గులాబీ దళం ప్రచారం

**వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బి.ఆర్.ఎస్. నాయకులు**

భీమదేవరపల్లి మే 05 (ప్రజామంటలు):
కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కొత్తకొండ గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, భీమదేవరపల్లి మండల యూత్ అధ్యక్షుడు ఎర్రోజు వినయ్ గ్రామంలో వాడ వాడలో గడపగడప తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బుర్ర రంజిత్, నక్క కృష్ణ, ఎర్ర కార్తీక్, డిష్ రమేష్, కంకల సురేష్, సిద్ధమల్ల విజయ్, గోదల రాజు, గూటం శ్రీకాంత్, చిట్యాల స్వామి, నీలం రంజిత్, కోతి వెంకటేష్, మాచర్ల రాము, అజయ్, ఎండి తహిరు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి మే 05 (ప్రజామంటలు):
తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు రాష్ట్రవ్యాప్తంగా తెలుపుచున్నట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం గతంలో మేము అధికారంలోకి వస్తే 100 రోజులలో ఎస్సి వర్గీకరణ చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పడం జరిగింది కానీ 10 సంవత్సరాలు పరిపాలించిన బిజెపి ప్రభుత్వం మాదిగ జాతికి తీవ్ర అన్యాయం చేసి వర్గీకరణ చేయకపోవడం దారుణమని అన్నారు. మాకు 400 ఎంపీ సీట్లు ఇస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని కర్ణాటక ఎంపీ అనంత కుమార్ హెగ్డే, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ బిజెపి ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపికి దళిత బహుజనులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను ఏ విధంగా ఓట్లు మీరు అడుగుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ వాదులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సంపూర్ణ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో తెలంగాణ అంబేద్కర్ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గం బాధ్యులు పొన్నాల ఫ్రాన్సిస్, గంగారపు రవి, గిరిమల్ల చంద్రమౌళి , కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే మండలంలో హరీష్ రావు పర్యటన

**రోడ్డు షో, కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలి : ఎల్తూరి ప్రభాకర్**

భీమదేవరపల్లి మే 04 (ప్రజామంటలు):
పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆదివారం ఉదయం భీమదేవరపల్లి ముండలం ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద రోడ్డుషో, కార్నర్ మీటింగ్ ప్రచార భాగంగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎల్తూరి ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ%ా%. భీమదేవరపల్లి మండల ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు అందరూ తరలివచ్చి రోడ్డు షో, కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## సాయిబాబా ఆలయం 13 వ వార్షికోత్సవం

మెట్ పల్లి మే 04 (ప్రజామంటలు):
మెట్ పల్లి సాయిబాబా ఆలయంలో శనివారం సాయిబాబా ఆలయ 13 వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజలు భజన కార్యక్రమం పల్లకి సేవ అనంతరం హారతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ దాత తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు మహాజన్ నర్సింలు, ఎనుగందుల చుక్కయ్య, మంచాల రవీందర్, దొంతుల రాజకుమార్, గుండా గణేష్, మాటేరి రాజమౌళి, క్యాతం రఘుపతి రెడ్డి, నాగేశ్వరరావు భక్తులు పాల్గొన్నారు.





## కరీంనగర్ ఎం.పి. అభ్యర్థి వెల్చాల రాజేందర్ గెలుపుకై ప్రచారం చేస్తున్న తంగళ్ళపల్లి రమేష్

ఎల్కతుర్తి మే 04 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలం జగన్నాధపూర్ గ్రామంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మూడవ రోజు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కరీంనగర్ ఎం.పి. అభ్యర్థి వెల్చాల రాజేందర్ గెలుపుకై ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ హాజరై ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మంత్రి పొన్న ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కే శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు చిర్ర సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు పెండ్యాల భాస్కర్, ఆరేపల్లి సమ్మయ్య, పెండ్యాల దేవేందర్, ఆరేపల్లి ఎల్లయ్య, ఆరేపల్లి రాములు, పంజాల రవి, పెండ్యాల సామెల్, పంజాల రమేష్, పంజాల స్వామి, పంజాల కనకయ్య, పంజాల పాండు బాబు, పంజాల శ్రీనివాస్, పెండ్యాల కృష్ణాకర్, పంజాల యాదగిరి, బొంత అనిల్, పెద్ద బోయిన కార్తీక్, పెద్ద బోయిన బిక్షపతి, కాంగ్రెస్ కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.





## కరీంనగర్ పార్లమెంట్ కోర్డినేటర్ గా మోలుగురి సదయ్య

జమ్మికుంట మే 04 (ప్రజామంటలు):
టి.పి.సి.సి. ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ, కరీంనగర్ పార్లమెంటరీ కోఆర్డినేటర్ జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగురి సదయ్య ను నియామకం చేయడం జరిగింది. ఈ నియామకానికి సహకరించి, నాపై నమ్మకం ఉంచినదుకు కృతజ్ఞతలు తెలుపుతూ... కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో క్షేత్ర స్థాయి లో కాంగ్రెస్ కార్యకర్తలు సమస్యలు, కొత్త, పాత కార్యకర్తల ను సామానువయ్యం చేసుతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజెందర్ రావు గెలుపు కోసం కృషి చేస్తాం అని తెలిపిన కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు మోలుగూరి సదయ్య తెలిపారు.



# ప్రజా సేవకై తపించే నాయకుడు జీవన్ రెడ్డి

**'అన్నా అంటే నేనున్నా' అని స్పందించే నాయకుడు**

**మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి**

**జగిత్యాలలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం**

జగిత్యాల మే 04 (ప్రజామంటలు):
ప్రజా సేవతో పాటు,జగిత్యాల ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే నాయకుడు జీవన్ రెడ్డి అని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని 25 వ వార్డులో శనివారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.... 40 ఏళ్లుగా పదవులు ఉన్న, లేకున్నా ప్రజల కోసం, ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకులు జీవన్ రెడ్డి అని చెబుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆయనకు ఓట్లేసి ఎంపీగా భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే బీజేపీ, బీఆరెస్ నాయకులకు కడుపు మండుతుందని ఏద్దేవా చేశారు. అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన అరు గ్యారంటీ లలో నాలుగు గ్యారంటీ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం కే దక్కిందన్నారు.
పదేళ్ళ అధికారం లో ఉన్న బీఆరెస్, బిజెపి నాయకులు ఇచ్చిన హామీలను విస్మరించారాని గుర్తు చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ కు వచ్చిన ఆధరణ చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. కల్లుండి చూడలేని, ప్రజలను పక్కదారి పట్టించి గెలిచేందుకు యత్నిస్తున్న ఆ రెండు పార్టీలకు ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని విజయలక్ష్మి పిలుపునిచ్చారు. షుగర్ ఫ్యాక్టరి కోసం పాదయాత్ర చేసిన వ్యక్తులు ఐదేళ్ల అధికారం లో ఉన్న పట్టించుకోలేదని, కాంగ్రెస్ షుగర్ ఫ్యాక్టరి తెరిపిస్తమంటే కాళ్ళలో కట్టె పెట్టే ప్రయత్నం చేయడం వారి కుటిల బుద్ధికి నిదర్శనమని ఆరోపించారు. ఐదు రోజుల పసుపు బోర్డు కు ఐదేళ్ల పట్టినప్పుడు నోరు మెదపని బీజేపీ, బీఆరెస్ శ్రేణులు కాంగ్రెస్ వంద రోజుల పాలనపై కన్నెర్ర చేయడం హాస్యాస్పదమన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని, నేరుగా అభివృద్ధి, సంక్షేమ విషయాల్లో పోటీ పడలేకనే మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి దొడ్డి దారిన ఓట్లు దండుకునే కుట్రలు చేస్తున్నారన్నారు. తెలంగాణ సమాజానికి సంక్షేమ అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశలు దక్కలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యలని విజయలక్ష్మి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'అన్నా అంటే నేనున్నా' అని స్పందించే నాయకునికి మీ అమూల్యమైన ఓటువేసి ఆశీర్వదించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, తోపారపు. రాజేందర్, గుమ్ముల జనార్దన్, రఘు, ఆకుల నాగరాజు, చిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఇంతటి దౌర్భాగ్య ప్రభుత్వాన్ని చూడలేదు

### సమిష్టిగా పనిచేస్తే విజయం టిడిపిదే

నెల్లూరు,మే4 (ప్రజా మంటలు): తన రాజకీయ జీవితంలో వైసీపీ లాంటి ప్రభుత్వాన్ని చూడలేదని తెలుగుదేశం పార్టీ నేత సోమిరెడ్డి చంద్రమోమన్ రెడ్డి పేర్కొన్నారు. వైకాపా నేతల దాడులను ప్రస్తావిస్తూ.. జగన్ లాంటి నాయకుడు ఉంటే ఇలాంటి పరిస్థితి అలాగే ఉంటుందని వ్యాఖ్యానించారు. రాబోయో సార్వత్రిక ఎన్నికలను పార్టీ కార్యకర్తలు సవాల్ గా తీసుకోవాలని పేర్కొన్నారు. జగన్ లాంటి నాయకుడు
ఉంటే అలాంటి నేతలనే ప్రోత్సహిస్తారని అన్నారు. తెదేపా కథ ముగిసినట్టేనని జగన్ ఏదేదో మాట్లాడారు. ఆ పార్టీనే చావుదెబ్బ తింది. చేరికల వల్ల పార్టీని బలోపేతం చేయాలి. కులాలు, మతాలు, ప్రాంతాల్ని రెచ్చగొట్టేందుకు అన్ని శక్తులూ ఒడ్డినా ప్రజలు విజ్ఞతతో వ్యవహరించారు. ఆయా సామాజిక వర్గాలన్నీ తెదేపాకే అండగా నిలవడం ఆహ్వానించదగ్గ పరిణామన్నారు. తెలుగుదేశం హయాంలో ఏపీలో 18 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు కూడా అందజేసామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో వివక్ష చూపొద్దని వివరించారు.

## జూన్‌లో హనుమత్ జయంతి ఉత్సవాలు

### విశేష అభిషేక, పూజలు చేయాలని టిటిడి నిర్ణయం

తిరుమల,మే4(ప్రజా మంటలు): హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేష అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తిరుమల అధికారులు అన్నారు. హనుమంతుని జన్మ విశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. తిరుమలలోని ఆకాశగంగ వద్ద శ్రీ బాలాంజనేయస్వామివారి ఆలయంలో జూన్ 1 నుండి 5 వరకు ఐదు రోజుల పాటు హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. జన్మ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జూన్ 1న శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ బేడి ఆంజనేయస్వామి వారికి విశేషంగా తిరుమంజనం కార్యక్రమం నివహించనున్నారు. 7వ మైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారికి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు టిటిడి ఇఓ ధర్మారెడ్డి. హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేష అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. హనుమంతుని జన్మ విశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో జూన్ 2న ఉదయం సూర్యోదయంతో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రారంభమవుతుందన్నారు. సుందరకాండలోని మొత్తం 2,872 శ్లోకాలను వేద పండితులు పారాయణం చేస్తారని ధర్మారెడ్డి తెలిపారు.

## వైకాపా నేతల దాడితో ఉద్రిక్తత

అనకాపల్లి,మే4 (ప్రజా మంటలు): అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం తారువ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు స్వగ్రామంలో కూటమి నాయకులు శనివారం ప్రచారానికి వెళ్లగా వారిపై వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడ్డారు. బీజేపీ నాయకుడిని ముత్యాల నాయుడు చెప్పుతో కొట్టడం పరిస్థితి ఉద్రిక్తంగా మారింది . ఒకరిపై ఒకరు దాడుల్లో నలుగురు కూటమి కార్యకర్తలకు తీవ్రగాయలయ్యాయి. బాధితులకు మద్దతుగా గ్రామానికి వెళ్లిన బీజేపీ ఎంపీ అభ్యర్థి సిఎం రమేశ్ కారు అద్దాలను దుండగులు ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సీఎంరమేశ్‌ను గ్రామం నుంచి పంపించేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పోలీసు బలగాలను మోహరించి పరిస్థితిని చక్కదిద్దారు.

## మద్యనిషేధం హామీ ఏమయ్యింది ?

### మద్యనిషేధం తరవాతే ఓట్లడుగానన్నారే

### సిఎం జగన్‌కు మరోఆరు షర్మి లేఖ



అమరావతి,మే4 (ప్రజా మంటలు): 'నవ సందేహాలు' పేరుతో సీఎం జగన్‌కు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరో లేఖ రాశారు. 'మీరు ప్రకటన చేసినట్లు మద్య నిషేధం హామీ ఎక్కడికి పోయింది. పాక్షికంగానైనా అమలవుతోందా? మూడు దశల్లో అమలు చేస్తామన్నారు. నిషేధం తర్వాతే మళ్లీ ఓట్లు అడుగుతామన్నారు. మద్యం అమ్మకాలతో ఆదాయాన్ని రూ.30 వేల కోట్లకు పెంచుకున్నారు. గతంలో మద్యంపై ఆదాయం.. ప్రజల రక్తమాంసాలపై వ్యాపారమన్నారు.. మరి మీరేం చేశారు? కనీవినీ ఎరగని బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా రూ.11 వేల కోట్లు రుణాలెందుకు? డ్రగ్స్ పట్టుబడుతున్న రాష్ట్రాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఎందుకుంది. 20.19 లక్షల మంది డ్రగ్స్‌కు అలవాలటుపడటం మీ వైఫల్యం కాదా?' అని షర్మిల లేఖలో ప్రశ్నించారు. జగన్ హామీలన్నీ ఫ్యాన్ గాలికి కొట్టుకుపోయాయని షర్మిల ఎద్దేవా చేశారు. ఐదేళ్లుగా వైకాపా ముఖ్యులంతా ఓ ముఠాగా ఏర్పడి అధికారాన్ని అక్రమాల కోసం వినియోగించారని విమర్శించారు. కడప అభివృద్ధిని విస్మరించి, కనీసం తాగునీటిని కూడా ఇవ్వని వైకాపా నాయకులకు ఓటెందుకు వేయాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. అంజాద్ బాషా, మల్లికార్జున్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి అందరూ దోపిడీదారులే. కడపలో వైకాపా చేసిన అభివృద్ధి శూన్యం. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదు. రాజధాని లేదు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది తప్ప అభివృద్ధి ఎక్కడా కనిపించడంలేదు. న్యాయం కోసం వైఎస్ వివేకానంద రెడ్డి ఆత్మ ఘోషిస్తోంది. చట్టసభలకు నిందితులు రావొద్దనే నేను పోటీ చేస్తున్నా. కడప ఎంపీగా నన్ను గెలిపించాలని కోరుతున్నా. ఎంపీగా రాజశేఖర్‌రెడ్డి బిడ్డ కావాలో.. వివేకాను హత్య చేయించిన అవినాష్‌రెడ్డి కావాలో నిర్ణయించు కోవాల్సిన సమయం వచ్చింది' అని షర్మిల అన్నారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్ మీద అవగాహన లేని పవన్

### పవన్ కల్యాణ్‌పై మంత్రి బొత్స ఆగ్రహం



విశాఖపట్నం,మే4 (ప్రజా మంటలు): జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ మీద పవన్ కళ్యాణ్ అవగాహనలేకుండా.. ఊగుతూ మాట్లాడం ఏమిటి? అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ మాటలను ఎందుకు పట్టించుకోవాలన్నారు. ఆయన మాట్లాడే భాష ప్రజాస్వామ్యబద్ధంగా ఉందా? ఇటువంటి వ్యాఖ్యలను ఎవరైనా హర్షిస్తారా అని మండిపడ్డారు. ఆయన భాష ఏంటి, ఆయన హావభావాలు ఏంటని అడిగారు. పవన్ కళ్యాణ్ ఏమైనా ప్రతిపక్ష నాయకుడా అని నిలదీశారు. ఆ పార్టీకి ఉన్న ఒక్క ఎమ్మెల్యే కూడా వెళ్ళిపోయారన్నారు. ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ అనేది ప్రజాభిప్రాయ సేకరణ జరగవలసి ఉందని... ఆ తర్వాతే చట్టం అవుతుందని తెలిపారు. దీనిపై కొన్ని పేపర్స్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయని.. వాటిని ఖండిస్తున్నామన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్ను రద్దు చేస్తామంటున్నారని.. ముందు అధికారంలోకి రావాలి కదా అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు పెరగలేదని చెప్పట్లేదని.. ఎన్నిసార్లు పెంచారో తనకైతే నిజంగా తెలియదన్నారు. తెలంగాణలో తమ కుమారుడు రెండున్నర ఎకరాలు భూమి కొన్నారని.. ఈ అంశంపై విచారణ జరుగుతుందని.. అందుకు తాము సహకరించామని తెలిపారు. ఇందులో వివాదాంశం ఏముందని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ మేనిఫెస్టోను జగన్‌మోహన్ రెడ్డి విడుదల చేశారన్నారు. కొంతమంది నియోజవర్గాల పరిధిలో వారి మేనిఫెస్టోను వారు విడుదల చేసుకుంటున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

## దాడులు, దోపిడీలే లక్ష్యంగా పాలన

### డబుల్ డి ప్రభుత్వం అంటూ పవన్ విమర్శలు



గుడివాడ,మే4 (ప్రజా మంటలు): జగన్‌ది డబుల్ డి (దాడులు, దోపిడీలు) ప్రభుత్వమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ విమర్శించారు. దాడులు, దోపిడీలు, బూతులు తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో ఆయన మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులు కాజేయాలని వైకాపా నేతలు చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు తమ ఆస్తులు కాపాడుకోవాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఎన్టీఆర్‌పై ప్రేమ ఉన్నట్లు జిల్లాకు పేరు పెట్టి హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు తీసేశారు. అప్పటికే యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు ఉన్నప్పుడు దాన్ని తీసేయాల్సిన అవసరమేంటి? అదేనా ఆయనకు మీరిచ్చే గౌరవం?తెలుగు ప్రజలకు ఉనికిని తెచ్చిన గొప్ప వ్యక్తి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తగ్గించడం లేదు. కానీ.. ఆయన కంటే ముందు చాలా మంది మహానుభావులు వచ్చారు. ఇంట్లో ఉన్నవాళ్లను కూడా వైకాపా నేతలు వ్యక్తిగతంగా దూషిస్తున్నారు. జనసేన సభ కోసం స్థలమిచ్చిన రైతుల ఇళ్లు కూల్చారు. 30 కేసులు నమోదైన జగన్ బెయిల్‌పై ఉన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రం సర్వ నాశనమైంది. గుడివాడలో నోరు పారేసుకునే ఎమ్మెల్యే నోరు కట్టడి చేయాలంటే కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాముని గెలిపించాలి. అధికార పీఠం మనదే.. వైకాపా అవినీతి కోటను బద్దలు కొడదాం' అని పవన్ పిలుపునిచ్చారు.

# భూమిమీద సంపూర్ణ హక్కులు రైతన్నలకే

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉద్దేశ్యం కూడా ఇదే

### తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం

### భూములు ఇవ్వడమే తప్ప తీసుకోవడం తెలియదు

### హిందూపురం ప్రచారంలో జగన్ స్పష్టీకరణ

హిందూపురం,మే4 (ప్రజా మంటలు): భూమిమీద సంపూర్ణ హక్కులు రైతన్నలకు కల్పించడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉద్దేశమని భూములు లాక్కోవడానికి కాదని వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. మీ బిడ్డ భూములు లాక్కోడని ఇస్తాడని ప్రజలకు హామీ ఇచ్చారు. హిందూపురంలో ఎన్నికల బహిరంగసభలో జగన్ ప్రసంగించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ ఐవీఆర్‌ఎస్ కాల్స్ చేస్తూ దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారు. ?మీ బిడ్డ జగన్ భూములు ఇచ్చేవాడే కానీ భూములు లాక్కునే వాడు కాదు. దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు అసలు నువ్వు మనిషివేనా అని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది రాబోయే రోజుల్లో గొప్ప సంస్కరణ అవుతుందని.. భూ వివాదాల వల్ల రైతులు, ప్రజలందరూ కూడా అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉందన్నారు. కానీ, అలా ఎవరూ కూడా ఎవరి చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి రాకూడదని.. ఇప్పుడు చేస్తున్న సర్వే పూర్‌ఖైన తర్వాత ?ఈ భూములపై ఎలాంటి వివాదం లేదని ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఇలా ఇచ్చే ల్యాండ్ లైటిల్స్ కు ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతులు తరఫున, భూ యజమానుల తరఫున ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది, వారి పక్షాన నిలబడుతుందని హామీ ఇచ్చారరు. ఇది చేయాలంటే మొదటగా రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి కావాల్సి ఉందన్నారు. బ్రిటీష్ కాలం తర్వాత.. ఇప్పుడు వందేళ్ల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎకరాను సర్వే చేయిస్తున్నామని. సరిహద్దు రాళ్లు పెడుతున్నాం.. రికార్డులన్నీ అప్డేట్ చేస్తున్నామన్నా?. రైతన్నలకే పదిలంగా హక్కు పత్రాలు పంపిణీచేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిగా 17 వేల రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తాం. అప్పుడు ప్రతి రైతన్న దగ్గర, ప్రతి ఒక్కరి దగ్గర వాళ్ల భూములకు సంబంధించిన పక్కా రికార్డులు ఉంటాయి. ?పూర్తి హక్కులతో రికార్డ్స్ అప్డేట్ అవుతాయి, సబ్ డివిజన్లు కూడా అవుతాయి. ఆ తర్వాత రైతులకు ఇచ్చే సంపూర్ణ హక్కులకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఈ మొత్త అంశంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ మండపడ్డారు. ఫిజికల్ డాక్యుమెంట్లు ఇవ్వడం లేదంటూ మరో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇప్పటివరకు కార్డ్-2 సాఫ్ట్ వేర్ తో 9 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. రిజిస్ట్రేషన్లు చేసిన తర్వాత భూయజమానులకు డాక్యుమెంట్లు ఇవ్వడం జరిగింది. దేశవ్యాప్తంగా కార్డ్-2 సాఫ్ట్ వేర్ అమలు జరుగుతోంది. పత్రాలల్లో తప్పులు ఉండకూడదని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి ఫార్మాట్ తీసుకొచ్చాం. సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుల్లో రిజిస్ట్రేషన్ కంప్లీట్ చేసి ఫిజికల్ డాక్యుమెంట్స్ ఇవ్వడం జరుగుతోందన్నారు. చంద్రబాబు చేసే ఇలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టోలో ఎప్పుడూ లేనివిధంగా రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 99 శాతం హామీలు అమలు అయ్యాయన్నారు. మొట్టమొదటిసారిగా ప్రభుత్వ బడుల పిల్లల



చేతుల్లో ట్యాబ్‌లు కనిపిస్తున్నాయి. గోరుముద్ద, అమ్మ ఒడి, పూర్తి ఫీజులతో ఇబ్బంది పడకూడదని జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన.. అక్కాచెలలెమ్మలు తమ సొంత కాళ్ల మీద నిల బడేందుకు ఆసరా, వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఇళ్ల పట్టాలు.. అవ్వాతాతలకు ఇంటికే పెన్షన్ కానుక. ఇవేవైనా గతంలో జరిగాయా?. రైతన్నలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా, ఉచిత బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూట 9గం. ఉచిత కరెంట్.. ఇవన్నీ గతంలో ఎప్పుడైనా జరి గాయా? అని ప్రశ్నించారు. మన బతుకులు బాగుపడాలన్నా. పేదల భవిష్యత్తు మారాలన్నా. లంచాలు లేని అవినీతి రహిత పాలన కొనసాగాలన్నా.. రెండు బటన్‌లు నొక్కాలని జగన్ పిలుపునిచ్చారు. ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని కోరారు.

## ఇంతటి దౌర్భాగ్య ప్రభుత్వాన్ని చూడలేదు

### సమిష్టిగా పనిచేస్తే విజయం టిడిపిదే

నెల్లూరు,మే4 (ప్రజా మంటలు): తన రాజకీయ జీవితంలో వైసీపీ లాంటి ప్రభుత్వాన్ని చూడలేదని తెలుగుదేశం పార్టీ నేత సోమిరెడ్డి చంద్రమోమన్ రెడ్డి పేర్కొన్నారు. వైకాపా నేతల దాడులను ప్రస్తావిస్తూ.. జగన్ లాంటి నాయకుడు ఉంటే ఇలాంటి పరిస్థితి అలాగే ఉంటుందని వ్యాఖ్యానించారు. రాబోయో సార్వత్రిక ఎన్నికలను పార్టీ కార్యకర్తలు సవాల్ గా తీసుకోవాలని పేర్కొన్నారు. జగన్ లాంటి నాయకుడు ఉంటే అలాంటి నేతలనే ప్రోత్సహిస్తారని అన్నారు. తెదేపా కథ ముగిసినట్టేనని జగన్ ఏదేదో మాట్లాడారు. ఆ పార్టీనే చావుదెబ్బ తింది. చేరికల వల్ల పార్టీని బలోపేతం చేయాలి. కులాలు, మతాలు, ప్రాంతాల్ని రెచ్చగొట్టేందుకు అన్ని శక్తులూ ఒడ్డినా ప్రజలు విజ్ఞతతో వ్యవహరించారు. ఆయా సామాజిక వర్గాలన్నీ తెదేపాకే అండగా నిలవడం ఆహ్వానించదగ్గ పరిణామన్నారు. తెలుగుదేశం హయాంలో ఏపీలో 18 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు కూడా అందజేసామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో వివక్ష చూపొద్దని వివరించారు.

## జూన్‌లో హనుమత్ జయంతి ఉత్సవాలు

### విశేష అభిషేక, పూజలు చేయాలని టిటిడి నిర్ణయం

తిరుమల,మే4 (ప్రజా మంటలు): హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేష అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తిరుమల అధికారులు అన్నారు. హనుమంతుని జన్మ విశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు.తిరుమలలోని ఆకాశగంగ వద్ద శ్రీ బాలాంజనేయస్వామివారి ఆలయంలో జూన్ 1 నుండి 5 వరకు ఐదు రోజుల పాటు హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. జన్మ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జూన్ 1న శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ బేడి ఆంజనేయస్వామి వారికి విశేషంగా తిరుమంజనం కార్యక్రమం నివహించనున్నారు. 7వ మైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారికి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు టిటిడి ఇఓ ధర్మారెడ్డి.హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేష అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. హనుమంతుని జన్మ విశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో జూన్ 2న ఉదయం సూర్యోదయంతో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రారంభమవుతుందన్నారు. సుందరకాండలోని మొత్తం 2,872 శ్లోకాలను వేద పండితులు పారాయణం చేస్తారని ధర్మారెడ్డి తెలిపారు.

## గందరగోళంగా పెన్షన్ల వ్యవహారం

### బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు

### 97.91 శాతం లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ

అమరావతి,మే 4 (ప్రజా మంటలు): రాష్ట్రంలో పండుటాకులపై జగన్ సర్కార్ పగబట్టింది. రాజకీయాల కోసం పెన్షన్ల వ్యవహారం గందరగోళంగా సాగుతోంది. దీంతో పెన్షన్‌దారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత రెండు రోజుల పెన్షన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పెన్షన్ డబ్బులు అందక వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అపసోపాలు పడి బ్యాంకులకు వస్తే బ్యాంకు అధికారులు పెట్టిన రూల్స్‌తో పెన్షన్‌దారులు నీరసించిపోతున్నారు. ఇంటికే వచ్చి పెన్షన్ ఇవ్వాలంటూ పెన్షనదారులు వేడుకుంటున్న పరిస్థితి.ఇటు శనివారం కూడా ఫించను కోసం వృద్ధులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. అకౌంట్లు ఇన్ ఆపరేటివ్‌గా ఉన్నాయి కాబట్టి రూ.500 అకౌంట్‌లో మెయింటెయిన్ చేయాలని సబ్బంది చెబుతున్నారు. అప్పోసోప్పో చేసి బ్యాంకుల్లో సొమ్ము వేసినా నాలుగురోజులు యాక్టివ్ కావడానికి సమయం పడుతుందని సిబ్బంది తెలిపారు. పటమట యూనియన్ బ్యాంకుకు వెళితే పెన్షన్ ఇస్తారని చెప్పడంతో ఉదయాన్నే ఓ వృద్ధురాలు అక్కడికు చేరుకుంది. అయితే హోం బ్రాంచ్ బంటుమిల్లి అంటూ అక్కడి వెళ్లి పెన్షన్ తెచ్చుకోవాలి సిబ్బంది తెలిపారు. దీంతో వృద్ధులు ఏం చేయాలో తెలియక ఆవేదనతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.ఎదో ఒకటి చేసి పెన్షన్ సొమ్ములు ఇంటికే పంపాలని వృద్ధులు కోరుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇంటికి వచ్చి ఇవ్వాలని పెన్షన్ దారులు వేడుకుంటున్నారు. ఇప్పటికే రెండు సార్లు బ్యాంకుల చుట్టూ తిరిగినప్పటికీ
వృద్ధులు ఇంకా పెన్షన్ తీసుకోలేకపోయారు. అటు వికలాంగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. జేబులో పైసాలేదంటూ వికలాంగులు ఆవేదన చెందుతున్నారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 1వ తేదీ నుంచి పెన్షన్ల పంపిణీ కొనసాగుతుంది. శుక్రవారం వరకు డీబీటీ ద్వారా పెన్షన్లను లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. అయితే, గత నెల సచివాలయాల దగ్గర పడిగాపులు కాసిన వృద్ధులు.. ఇప్పుడు తమ ఖాతాల్లో పడిన సొమ్ము తీసుకోవడానికి బ్యాంకుల దగ్గర క్యూలు కడుతున్నారు.. బ్యాంకులు ఓపెన్ చేయకముందే.. ఉదయం 9 గంటల నుంచే వాటి ముందు క్యూలు కడుతున్నారు.. అయితే, డీబీటీ ద్వారా డబ్బులు జమ కానివారికి ఇవాళ్టి నుంచి ఇంటి దగ్గరే పెన్షన్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది..పీ ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ కోసం ఈ నెల 1,945.39 కోట్ల రూపాయలు విడుదల చేసింది. మొత్తం ఏపీలో పెన్షనర్ల సంఖ్య 65,49,864గా ఉందని.. మూడు రోజుల్లో 64,13,200 మందికి అంటే 97.91 శాతం లబ్దిదారులకు పెన్షన్లు అందించినట్టు ప్రభుత్వం ప్రకటించింది.. మరోవైపు.. మొత్తం 16,57,361 మందిలో 15,95,482 (96.27 శాతం) మందికి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించింది . 48,92,503 మందిలో 48,17,718 (98.47 శాతం) మందికి డీబీటీ ద్వారా పెన్షన్లు అందించినట్టు పేర్కొంది.. 74,399 మంది బ్యాంకు ఖాతాలు పని చేయకపోవడంతో పెన్షన్ అందలేదని స్పష్టం చేసింది.. పెన్షన్ అందని 74,399 మందికి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించాలని ఏపీ ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది.. ఈ రోజు, రేపు 74,399 మందికి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించాలని కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి.. ఈ మేరకు ఏపీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.

## చురుకుగా పోస్టల్ బ్యాలెట్

### ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు



విజయవాడ,మే4 (ప్రజా మంటలు): ఉద్యోగస్తుల కోసం ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ శనివారం ఉదయం 10 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రారంభమైంది జిల్లాలో పనిచేస్తున్న ఏపీవోలు, పీవోలు, మైక్రో అబ్జర్వర్లు, వీరితోపాటు జిల్లాలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నవారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసులకు ఆదివారం ఓటింగ్ ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి ఎస్ ఢిల్లీ రావు తెలిపారు.శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళం నెలకొంది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో వచ్చారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా.. సిబ్బంది రాక ఆలస్యం కావడంతో 9.30 గంటల వరకు కేంద్రాన్ని తెరవలేదు. పోలింగ్ కేంద్రం తెరిచాక ఒకేసారి అధిక సంఖ్యలో ఉద్యోగులు లోపలికి ప్రవేశించారు. దీంతో గందరగోళం నెలకొంది. బూత్‌లోని పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లోకి ముగ్గురు, నలుగురు ఒకేసారి వెళ్లడం గమనార్హం. దీంతో రహస్యంగా వేయాల్సిన ఓటును.. ఓపెన్‌గానే వేశారు. మరోవైపు వైకాపా నాయకులు పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కొందరు ఉద్యోగులను ప్రలోభాలకు గురిచేసేందుకు యత్నించారు. ఇంత జరుగుతున్నా అక్కడ పోలీసులు కనిపించలేదు.

# కాంగ్రెస్ పాలనలో మార్పు కనిపిస్తోంది

- మోటర్లు కాలుతున్నాయ్..కరెంట్ రావడం లేదు
- వడ్లు కొనే దిక్కు లేదు.. ఉన్న పథకాల్లో కోతలు
- ఐదు గ్యారెంటీల పేరుతో అబద్దాలు ప్రచారం
- రాష్ట్రంలో నిశ్శబ్ధ విప్లవం మొదలయ్యింది
- మళ్లీ బిఆర్ఎస్‌కు అనుకూలంగా పరిస్థితులు
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల కన్నా ఎక్కువ సీట్లు
- మీట్ దప్రెస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**హైదరాబాద్,మే 4 (ప్రజా మంటలు):** కాంగ్రెస్ చెప్పినట్టు రాష్ట్రంలో మార్పు మొదలైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ వచ్చాక మళ్లీ తాగునీటి కొరత వచ్చిందని, ప్రజలకు నీళ్ల కష్టాలు మొదలయ్యాయని, విద్యుత్ సరఫరాలో మార్పు మొదలైందన్నారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని, కాంగ్రెస్ 15 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలతో ప్రజల గుండెలు మండుతున్నాయన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు అపూర్వ ప్రజాధరణ వస్తున్నది. మహిళలు, రైతులు, యువత కేసీఆర్‌కు స్వాగతం పలుకు తున్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుంది. కాంగ్రెస్ బీజేపీ కంటే బీఆర్ఎస్‌కు ఎక్కవ సీట్లు వస్తాయన్నారు. కేసీఆర్ పాలనలో ఉన్నప్పుడు ఒక్క మోటర్ కూడా కాలలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయని చెప్పారు. 'ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు తగ్గిపోయాయి. ప్రతిపక్షాలతో జైళ్లను నింపడంలో మార్పు మొదలైంది. కొత్త పథకాలు రాలేదు, ఉన్న పథకాల్లో కోతలు వచ్చాయి. ఆరు గ్యారంటీల్లో ఒక్కటైనా అమలయ్యిందా?. ఐదు గ్యారంటీలు అమలు చేశామని అబద్దాలు చెప్తున్నారు. మొదటి గ్యారంటీ మహాలక్ష్మి అమలు చేశారా? రెండో గ్యారంటీ రైతులకు రుణమాఫీ, బోనస్ ఇచ్చారా?, మూడో గ్యారంటీ ఇంటి స్థలం ఎవరికైనా ఇచ్చారా? నాలుగో గ్యారంటీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదు? ఐదో గ్యారంటీ చేయూత ఫెయిల్. గృహజ్యోతి కూడా పాక్షికంగానే అమలుచేశారు. 90 లక్షల మంది ఉంటే 30 లక్షల మందికి గృహజ్యోతి ఇచ్చారు. రైతులకు మోసం, మహిళలకు మోసం, పేదలకు మోసం. కాంగ్రెస్ మోసం చేయని మనిషి లేడు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదు. అన్నవస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టయ్యింది. బాండ్ పేపర్ బౌన్స్ చేసిన కాంగ్రెస్‌కు శిక్ష వేయాలని ప్రజలు నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు.. ఇప్పుడు ప్రతి ఊరి దేవుడిపై ఓట్లు. బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు. రైతుబంధు రాలేదంటే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అన్నడు. మంత్రి తుమ్మలకే రైతుబంధు రాలేదన్నారు.

రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష, వ్యవహార శైలి. రేవంత్ భాషను తెలంగాణ ప్రజలు అంగీకరించడం లేదు. తెలంగాణ సాధించిన కేసీఆర్ పట్ల రేవంత్ భాషను ప్రజలు ఆమోదించడం లేదు. యువతకు, భవిష్యత్ తరానికి రేవంత్ ఏం సందేశం ఇస్తున్నారు?. కేసీఆర్ చేసినవాటికి వ్యతిరేకంగా చేయడమే రేవంత్ ఉద్దేశం. కొత్త జిల్లాలను తీసేస్తామని రేంత్ అంటున్నరు. కొత్త జిల్లాల వల్ల పరిపాలన ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. రోజూ ప్రజలను కలుస్తానని చెప్పిన సీఎం.. మొదటి రోజు తప్ప మళ్లి కనిపించలేదు. 3.50 లక్షల దరఖాస్తులు వస్తే ఎన్ని పరిష్కరించారో చెప్పలేదన్నారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతున్నది. పార్టీలు మారినవారిని రాళ్లతో కొట్టాలన్న రేవంత్ ఇప్పుడు చేస్తున్నదేంటి?. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పారు. కానీ, బీఆర్ఎస్ నుంచి చేర్చుకున్న ఎమ్మెల్యేలున్న వేదికపైనే మేనిఫెస్టో ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి. తెలంగాణలోని ఏడు మండలాలను, సీలేరు ప్రాజెక్టుని కేంద్రం ఏపీలో కలిపింది. బీజేపీ ప్రభుత్వం బిల్లు పెడితే కాంగ్రెస్ మద్దతిచ్చింది. దానిని బీఆర్ఎస్ వ్యతిరేకించింది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కుట్ర చేస్తున్నారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలుంటేనే ఉమ్మడి రాజధాని కుట్రను అడ్డుకుంటారు. వడ్లు కొనడం చేతగాని బీజేపీ తెలంగాణలో ఓట్లు ఎలా అడుగుతుంది?. నూకలు బుక్కమన్న ఆ పార్టీకి తెలంగాణ రైతులు ఎందుకు ఓటు వేయాలి. బీజేపీ తెలంగాణకు ఏమిచ్చిందని ఓట్లు అడుగుతున్నది. బీజేపీ పాలనలో అదానీ ప్రపంచ కుబేరుడయ్యాడు. కేసీఆర్ కంటే ధార్మికుడు, భక్తుడు బీజేపీలో ఎవరూ లేరు. గతంలో దేవాలయాల నిధులు ఇతర అవసరాలకు వాడేవారు. కానీ, దేవాలయాలకు ప్రభుత్వ నిధులు ఇచ్చింది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని ముఖ్యమంత్రి చెప్పవచ్చా. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. నిర్మాణరంగంపై ఆధారపడిన లక్షల మంది రోడ్డునపడ్డారు. రేవంత్ బీజేపీలో చేరుతారని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. పార్టీ మార్పు విషయమై బీజేపీ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఎందుకు ఖండించడం లేదు. మోదీ ఆశీర్వాదం కావాలని రేవంత్ రెడ్డి కోరుతున్నారు. 8 సీట్లలో బీజేపీ గెలుపునకు రేవంత్ సహకరిస్తున్నారు. ముస్లింలు, క్రైస్తవులు కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి. బీజేపీతో కలిస్తే జోడీ.. లేకుంటే ఈడీ. అక్రమ కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారు. ÷ఎస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ. మైనార్టీలకు అండగా ఉంటుంది. కేంద్రంలో ఈసారి వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ఎక్కువమంది బీఆర్ఎస్ ఎంపీలుంటేనే తెలంగాణ కోసం కొట్లాడతారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినవాళ్లను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. తాము అత్యధిక సీట్లు గెలుస్తున్నాం.. మాకు ఆ విశ్వాసం ఉంది. మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ అన్యాయం చేసింది. ఎస్సీ వర్గీకరణపై బీజేపీ మేనిఫెస్టోలో మాట కూడా లేదు' అని హరీశ్ రావు అన్నారు.

## మంగళసూత్రం విలువ తెలుసా

### ప్రధాని మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ దానం



**హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు):** ఆడవారు పవిత్రంగా భావించే మంగళసూత్రం విలువ ప్రధాని మోదీకి ఏమి తెలుస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ఎద్దేవా వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలు మంగళసూత్రాలు అమ్ముకోవాలని ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. శనివారం బంజారాహిల్స్ లోని లేక్ వ్యూ బంజారాలో నిర్వహించిన ఖైరతాబాద్ డివిజన్ కార్యకర్తల సమ్మేళనా నికి దానం నాగేందర్‌తో పాటు కార్పొరేటర్ పి.విజయారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. అబ్‌కి బార్ 400 అని ప్రధాని మోదీ పిలుపునిస్తున్నారని, ఇలా సీట్లు వస్తే చైనా, రష్యా అధ్యక్షుల మాదిరి రాబోయే 20సంవత్సరాలు తానే ప్రధాన మంత్రిగా ఉండాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. కానీ ప్రజలు ఈ విష యం పసిగట్టి బీజేపీకి కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిస్తున్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించేందుకు రిజర్వేషన్‌లు ఏర్పాటు చేస్తే వాటిని ఎత్తేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి సికింద్రాబాద్ పార్లమెంట్‌కు ఏం చేయలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పేందుకే సీఎం రేవంత్‌రెడ్డి తన లాంటి ప్రజా నాయకుడికి టికెట్ ఇచ్చారని దానం పేర్కొన్నారు. అన్ని వర్గాల సమస్యలు తెలిసిన తనకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధికి పునాదులు వేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ పి.విజయారెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ అంటే కాంగ్రెస్ కంచుకోట అని రాబోయే ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యం తో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నారికెళ్ల నరేష్, దన్‌రాజ్‌రాథోడ్, వంశీ పాల్గొన్నారు.

## గ్రామాల్లో బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన

### కాంగ్రెస్ వైఫల్యాలే మా విజయానికి బాటలు

### ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్,మే4 (ప్రజా మంటలు):** గ్రామాల్లో బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన వస్తున్నదని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా నెరవేర్చ లేదని విమర్శించారు. రైతుబంధు ఎప్పుడు ఇవ్వాలో కూడా రేవంత్ రెడ్డికి తెలియదని ఎద్దేవాచేశారు. కరెంటు సరిగా లేక రైతుల మోటార్లు కాలి పోతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, పార్టీ నాయకులతో కలిసి వినోద్ కుమార్ మీడియా తో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో కరెంటు ఎందుకు పోలేదు.. ఇప్పుడు ఎందుకు పోతున్నదని ప్రశ్నించారు. ఇండ్లలో మళ్లీ ఇన్వర్టర్లు కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. కరీంనగర్‌కు బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఏం చేశారో చెప్పాలన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం కొట్లాడానని గుర్తుచేశారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు రైల్వే లైన్‌కోసం నిధులు తీసుకొచ్చానని తెలిపారు. కేబుల్ బ్రిడ్జి నిర్మించి నగరాన్ని సుందరంగా ర్పిదిద్దామన్నారు. కరీంనగర్‌కు ఉన్నత విద్యా సంస్థలు తేవాలనేది తన లక్ష్యమని పట్టణానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తీసుకొస్తానని, సింగపూర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటామని చెప్పారు. ఇప్పటికే విద్యాసంస్థకు అవసరమైన 150 ఎకరాల భూమిని కూడా గుర్తించామన్నారు. ఇన్నాళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్‌లోకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రజలు అభివృద్ధి కోరుకుంటారో.. విధ్వంసం కోరుకుంటారో ఒక్కసారి ఆలోచించాలన్నారు. పనిచేసే నాయకులకే ప్రజలు ఓటు వేయాలని కోరారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పాలని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాబోయే రోజుల్లో కాలమే వారికి బుద్ధి చెబుతుందన్నారు.

## తెలంగాణ కు రావాల్సిన వాటా అడిగే దమ్ము, ధైర్యం బిఆర్ఎస్ ఎంపిలకు మాత్రమే ఉంటది : పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 04 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి ల మీడియా సమావేశం జరిగింది. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల శాతం తో ఓటమి చెందడం జరిగింది. కాంగ్రెస్ బీజేపీ కుమ్మక్కు అయినాయి. ఎన్నికల్లో 12 పైన ఎంపి స్థానాలు బిఆర్ఎస్ కైవసం, గ్రామాల్లో వ్యవసాయ రంగం ను పండగ చేసిన ఘనత కేసీఆర్ ది, కెసిఆర్ సర్కార్ రేవంత్ సర్కార్ వ్యవసాయ రంగం లో తేడాను ప్రజలు గమనిస్తున్నారు. రుణ మాఫీ విషయం లో రేవంత్ అబద్దాలు చెప్తున్నారు. 15 వేల రైతు బందు ఏమైంది. కెసిఆర్ ఇచ్చిన 10 వెలు సైతం ఇవ్వడం లేదు. 500 బోనస్ ఇస్తాం అన్నారు ఏమైంది అని ప్రశ్నించారు. పంటల బోనస్ అప్పుడు వానాకాలం లేదు. ఇప్పుడు యాసంగి కూడా లేదు. రాష్ట్రంలో రైతు భీమా, 24 గంటల కరెంటు,సాగు నీరు ఇచ్చే పరిస్తితి లేదు. 6 నెలల్లో రేవంత్ సర్కార్ చేసిన నష్టం రైతులకు తెలుసు.బీట్ లలో తూర్పార మిషన్ లు, గన్ని సంచీలు అందుబాటు లో లేవు. రేవంత్ సర్కార్ కు ప్రజలు బుద్ధి చెప్తారు.సంక్షేమం విషయం లో ప్రతి ఆడబిడ్డకు 2500. 4 వేల పెన్షన్ ఇస్తాం అన్నారు. కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తాం అన్నారు. న్యూట్రిషన్ కిట్స్,కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు కావడం లేదు. 50 వేల మెగా డిఎస్సీ ఏమైంది. 4 వేల నిరుద్యోగ భృతి పై నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి. హామీలు అమలు చేసే వరకు వదిలే ప్రసక్తే లేదు. జాబ్ క్యాలండర్ ఎందుకు ప్రకటించడం లేదు.

కాలేజీ వెల్లె అమ్మాయి లకు స్కూటీ పంపిణీ ఏమైంది. అన్ని అబద్దాల హామీలతో ప్రజలను మోసం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మోస పోయే పరిస్తితి లేదు. తెలంగాణ కు రావాల్సిన వాటా అడిగే దమ్ము ధైర్యం బిఆర్ఎస్ ఎంపి లకు మాత్రమే ఉంటది. బిజెపి ఎంపి అరవింద్ బాండ్ పేపర్,పసుపు బోర్డు అబద్దలపై గెలిచారు. బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కు అయితే ప్రజలు కూడా కుమ్మక్కై బి అర్ ఎస్ కె ఓట్లు వేస్తారు.కెసిఆర్ బస్సు యాత్ర విజయవంతం అవుతున్నాయి.కెసిఆర్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సతీష్, మోర హనుమండ్లు, రాజేందర్ రెడ్డి,కోల శ్రీనివాస్, మనోహర్ రెడ్డి, ఆనంద్ రావు, లక్ష్మిపతి, సురేందర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ముగిసాక మెట్రో విస్తరణపై డిపిఆర్

**హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మెట్రో రెండో దశ సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రారంభమైన 2017 నవంబర్ 28 నుంచి ఈనెల 2 వరకు 54 కోట్ల మంది ప్రయాణించారని, తద్వారా వివిధ వాహనాల్లో 14.05 కోట్ల లీటర్ల పెట్రోల్, డీజిల్‌ను ఆదా చేశామని చెప్పారు. గత ఫిబ్రవరి 2 వరకు 50 కోట్ల మంది ప్రయాణికుల మైలురాయి చేరిన సందర్భాన్ని పురస్కరించుకుని అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఉత్సవాలు నిర్వహించారు. తరచుగా మెట్రోలో ప్రయాణించే వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు ఆ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన 'గ్రీన్ మైల్ రాయల్టీ క్లబ్'ను ఎన్వీఎస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంతో నడిచే ఏకైక మెట్రో రైలు హైదరాబాద్‌లో మాత్రమే ఉందన్నారు. హైదరాబాద్‌లో అన్ని ప్రాంతాలను కలుపుతూ మెట్రోను నడపాలని సీఎం సూచించారని, ఆ మేరకు మెట్రోను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించండి కాంట్రాక్టర్ల అల్టిమేటమ్

**హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు):** పెండింగ్ బిల్లులపై కాంట్రాక్టర్లు జీహెచ్ఎంసీకి మరోసారి అల్టిమేటం జారీ చేశారు. ఈ నెల 18వ తేదీలోపు బకాయి బిల్లులన్నీ చెల్లించని పక్షంలో పనులు నిలిపివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. బల్దియా కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. వర్షాకాలం పనులు ఎవరూ చేయవద్దని, బిడ్‌లూ దాఖలు చేయొద్దని సూచించారు. ఇందుకు కాంట్రాక్టర్లు అందరూ అంగీకరించారన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని నెల క్రితం కమిషనర్‌కు లేఖ ఇచ్చామని, గత నెల 18వ తేదీ వరకు మీ చేతిలో ఉన్న అత్యవసర పనులు ఈ నెల 18వ తేదీ నాటికి పూర్తి చేయాలని అసోసియేషన్ కాంట్రాక్టర్లకు సూచించింది. తక్షణ మరమ్మతు బృందాలు (ఐఆర్‌టీ) పనులకు ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉందని, వచ్చే వర్షాకాలం పనులకు ఎవరూ బిడ్‌లు దాఖలు చేయవద్దని, బకాయి బిల్లుల కోసం పోరాడుతోన్న సంఘానికి సహకరించాలని కోరారు. ఈ నెల 18వ తేదీ నుంచి స్వచ్ఛందంగా కాంట్రాక్టర్లు పనులు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న జీహెచ్ఎంసీ గత రెండు, మూడేళ్లుగా కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో పెడుతోంది. రహదారుల నిర్మాణం, మరమ్మతు, నాలాల రిటైనింగ్ వాల్ నిర్మాణం, పూడికతీత తదితర పనులకు సంబంధించి దాదాపు రూ.1350 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు తెలిపారు. వేతనాలు, అప్పులకు వాయిదాల చెల్లింపునకు ఇబ్బంది పడుతోన్న బల్దియా కాంట్రాక్టర్ల బకాయిలను దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టింది. ఆర్థిక సంవత్సరం ముగిసిన మార్చిలో, ఎర్లీ బర్డ్‌తో ఏప్రిల్‌లో సంస్థకు రూ.1000 కోట్లకుపైగా ఆదాయం వచ్చింది. అయినా బకాయిలు చెల్లించడం లేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. గతేడాది మార్చి నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, చేసిన అప్పులకు అధిక వడ్డీలు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పనులు నిలిపివేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే

### మోత్కుపల్లి నర్సింహులు భావోద్వేగం

### ఇందిరా పార్క్ వద్ద నిరసన దీక్ష

**హైదరాబాద్,మే4 (ప్రజా మంటలు):** పార్లమెంటు ఎన్నికల్లో తమ సామాజికవర్గానికి ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వకపోవడంపై మాదిగలు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని మోత్కుపల్లి నర్సింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మనల్ని ఎందుకు గుర్తించడం లేదంటూ కంటతడిపెట్టారు. అందరూ ఏకమై ఈ ఎన్నికల్లో మాదిగల బలమేంటో కాంగ్రెస్‌కు తెలిసేలా చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్



రెడ్డి పుట్టకముందే తాను ఎమ్మెల్యేను అని.. రేవంత్ బెదిరింపులకు బెదిరేది లేదని స్పష్టం చేశారు. తమకు గౌరవం ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను పాతిపెడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎస్సీల వర్గీకరణ చేయలేకపోయిందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎంపీ సెగ్మెంట్లతో పాటు, కంటోన్మెంట్‌లో ఒక్క టికెట్ కూడా మాదిగలకు కేటాయించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన వివేక్, కడియం కుటుంబానికి కూడా టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కడియం శ్రీహరి కుమార్తె కావ్య ఎంపీ టికెట్ తెచ్చుకునేంతవరకు కూడా ఆమెకు కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం కూడా లేదని తెలిపారు. అలాంటప్పుడు కాంగ్రెస్‌కు మాదిగలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. మాదిగలను కాంగ్రెస్ అవమానపరిచిందని మండిపడ్డారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మాదిగలు, బీసీలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈసీ అనుమతితోనే మహాధర్నా చేస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ దీక్షపై కూడా మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. రాజ్యాంగం కోసం కాంగ్రెస్ ధర్నా చేయడం లేదని.. మాదిగల వల్ల నష్టం కాబట్టే ధర్నా చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేదు.. మాదిగల ఓట్లతో కాంగ్రెస్‌కు మాత్రం ప్రమాదం ఉందన్నారు. సీట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని పిలుపునిచ్చారు. మందకృష్ణ ప్రేరణతో గ్రూప్1 ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ సమాధి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com